RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

తెలంగాణ తల్లి

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :354 మంగళవారం , ఏప్రిల్ 21, 2026, పేజీలు -20 వెల :5/-

## తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేశారు
## ప్రజల ఆశల పై మట్టి కొట్టారు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

గత పది సంవత్సరాలు ప్రజలు తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆశలపై మట్టి కొట్టి మన్ను పోశారని బిఆర్ఎస్‌పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. రాజకీయ పార్టీలను మోసం చేసి, ప్రజలను వంచించి, వ్యవస్థలను దోచుకున్నారని విమర్శించారు. అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని - మిగతా2లో

# కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న సిఎం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం రూ.198 కోట్లతో చేపట్ట బోయే ఆలయ అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించు కున్నారు. ఆలయ అభివృద్ధి , మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ పనులపై ఈ పర్యటనలో ఆయన ప్రధానంగా దృష్టి సారించారు. కాళేశ్వరం చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. రేవంత్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఆలయ - మిగతా2లో




## దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

తెలంగాణ పత్రిక ప్రతినిధి


భారత్, దక్షిణ కొరియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మూడు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చారు. ఇరు దేశాల మధ్య సోమవారం పలు ఒప్పందా లు కుదిరాయి. అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. - మిగతా2లో



## పశ్చిమ బెంగాల్లో అభివృద్ధి శూన్యం
## కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ విమర్శలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

పశ్చిమబెంగాల్‌లో దశాబ్దానికి పైగా టీఎంసీ అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. దేశంలోని చాలా రాష్ట్రాలు కేవలం 5 నుంచి 8 ఏళ్లలో అభివృద్ధి సాధించాయని, దేశ ఆర్థిక వృద్ధిలో 10 శాతంగా ఉన్న పశ్చిమబెంగాల్ టీఎంసీ అధికారంలోకి వచ్చాక 5 శాతానికి పడిపోయిందని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ మార్పును తీసుకురావా లని ఓటర్లను కోరారు. - మిగతా2లో



## అమెరికా చరిత్రలో అతిపెద్ద రిఫండ్
## సుప్రీంకోర్టు తీర్పుతో సుంకాలు తిరిగి చెల్లింపు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన సుంకాలు చెల్లుబాటు కావంటూ అక్కడి సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించిన నేపథ్యంలో సుంకాల తిరిగి చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైంది. అమెరికా కస్టమ్స్ బోర్డర్ ప్రొటెక్షన్ ఇందుకోసం ఆన్‌లైన్ సిస్టమ్‌ను తీసుకొచ్చింది. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 8 గంటల నుంచి దిగుమతిదారులు, వారి బ్రోకర్లు క్లెయిమ్‌లను సబ్మిట్ చేయొచ్చు. అమెరికా చరిత్రలో ఇది అతిపెద్ద రిఫండ్ ప్రక్రియగా నిలవనుంది. - మిగతా2లో

## పరీక్షల వేళ కట్టుదిట్టమైన భద్రత

తెలంగాణ పత్రిక ప్రతినిధి

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో సైబరాబాద్ సీపీ రమేశ్ కీలక ఉత్తర్వులు జారీ చేశారు. ఇంటర్, తెలంగాణ ఓపెన్ స్కూల్స్ సొసైటీ పరీక్షల సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతని పెంచుతున్నట్లు స్పష్టం చేశారు. ఏప్రిల్ 20వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ప్రత్యేక నిబంధనలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 200 మీటర్ల పరిధిలో గుమిగూడటానికి నిషేధం విధిస్తున్నట్లు సైబరాబాద్ సీపీ - మిగతా2లో



## బీఆర్ఎస్ పార్టీలో చేరిన జీవన్ రెడ్డి...
## కండువా కప్పి ఆహ్వానించిన కేసీఆర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి

జగిత్యాల మాజీ శాసనసభ్యుడు జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మినీస్టేడియంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సుమారు 40 మంది తన ముఖ్య అనుచరులతో కలిసి ఆయన 'కారు' ఎక్కారు. ఈ సభకు - మిగతా2లో



## కేసీఆర్ జగిత్యాల సభకు హరీశ్ రావు గైర్హాజరు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

చాలా రోజుల విరామం తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మళ్లీ ప్రజల్లోకి వస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత తొలిసారి గా ఆయన ఇవాళ జగిత్యాలలో నిర్వహించనున్న 'బీఆర్ఎస్ ఆశీ ర్వాద సభ'లో పాల్గొని ప్రసంగించ నున్నారు. ఇందుకోసం సాయంత్రం ఎర్రవల్లి ఫాంహౌస్ నుంచి ఆయన బయలుదేరనున్నారు. - మిగతా2లో



## కావాలనే రేంవత్ సభకు పోటీ
## జగిత్యాల సభ పై మండిపడ్డ పిసిసి చీఫ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి

సీఎం రేవంత్ రెడ్డి రైతుసభకు సభకు పోటీగా కేసీఆర్ సభ పెట్టారని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. రేవంత్ సభ 20 రోజుల ముందే ఫిక్స్ అయిందని గుర్తు చేశారు. కేసీఆర్‌కి మాది కౌంటర్ ప్రోగ్రాం కాదని కుండబద్దలు కొట్టారు. ఆశల పల్లకిలో ఊరేగించడం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి అలవాటేనంటూ - మిగతా2లో



## బిఆర్ఎస్‌లో జీవన్ రెడ్డి ఒక్కరోజు విఐపి మాత్రమే

తెలంగాణ పత్రిక ప్రతినిధి

బీఆర్ఎస్ భవిష్యత్తు అంధకారంలో ఉందని ఎంపీ చామల కిరణ్ రెడ్డి అన్నారు. జీవన్ రెడ్డి బిఆర్ఎస్‌లో ఒక్కరోజు విఐపి మాత్రమేనని అన్నారు. జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరడం వలన లాభం కంటే నష్టమే ఎక్కువని ఎంపీ అన్నారు. సోమవారం మీడియాతో - మిగతా2లో



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజస్


## దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

-మొదటిపేజీ తరువాయి

అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో ఇది కీలక ముందడుగు అని అన్నారు. భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలు కేవలం వాణిజ్యానికి మాత్రమే పరిమితం కాకుండా టెక్నాలజీ, రక్షణ, షిప్ బిల్డింగ్, ఎనర్జీ వంటి విభిన్న రంగాల్లో విస్తరిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. చిప్స్ నుంచి షిప్స్ వరకు, ట్యాలెంట్ నుంచి టెక్నాలజీ వరకు, ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి ఎనర్జీ వరకు.. ఇలా వివిధ రంగాల్లోని అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం చేసుకుంటున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సుమారు 27 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యాన్ని 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రధాని తెలిపారు. ఈ సమావేశంలో పలు కీలక ఒప్పందాలు కూడా కుదిరాయి. ముఖ్యంగా పారిశ్రామిక రంగం, టెక్నాలజీ, ఎనర్జీ, క్రిటికల్ మినరల్స్ వంటి రంగాల్లో పరస్పరం సహకరించుకునేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. అలాగే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం రెండు దేశాలు కలిసి పనిచేస్తాయని మోదీ తెలిపారు.

## పశ్చిమ బెంగాల్లో అభివృద్ధి శూన్యం

-మొదటిపేజీ తరువాయి

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ మార్పును తీసుకురావాలని ఓటర్లను కోరారు. సోమవారంనాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలు వరుసగా మూడుసార్లు టీఎంసీకి అధికారం ఇచ్చారని, 15 ఏళ్లు అంటే అదేమంత తక్కువ సమయం కాదని చెప్పారు. పశ్చిమబెంగాల్ ప్రజలు భయం గుప్పిట్లో ఉన్నారని, ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఈసారి బీజేపీకి బాసటగా నిలవాలని రాజ్‌నాథ్ సింగ్ కోరారు. 'భయాందోళనల మధ్య ఇక్కడి ప్రజలు కాలం నెట్టుకొస్తున్నారు. వారందరికీ ఒకటే చెప్పదలచుకున్నాను. ఈసారి మార్పు తప్పనిసరిగా రావాలి. బీజేపీకి మీరంతా అండగా నిలబడాలి' అని విజ్ఞప్తి చేశారు. మహిళా సాధికారతకు కేంద్రం కట్టుబడి ఉందని, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రధానమంత్రి మోదీ స్థిరనిశ్చయంతో ఉన్నారని చెప్పారు. 'ఇవాళ కాకపోతే, రేపు అది జరిగి తీరుతుంది' అని భరోసా ఇచ్చారు.పశ్చిమబెంగాల్‌లో బీజేపీ విజయావకాశాల పై రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని సీట్లు వస్తాయనేది చెప్పలేను కానీ, బీజేపీకి స్పష్టమైన మెజారిటీ వచ్చితీరుతుందన్నారు. మూడింట రెండు వంతుల సీట్లు ఖాయమని చెప్పారు.

## అమెరికా చరిత్రలో అతిపెద్ద రిఫండ్

-మొదటిపేజీ తరువాయి

అయితే, 1977 నాటి అత్యవసర అధికారాల చట్టం కింద ట్రంప్ ఈ సుంకాలను విధించడం రాజ్యాంగ విరుద్ధమని ఈ ఏడాది ఫిబ్రవరి 20న సుప్రీంకోర్టు 6-3 మెజారిటీతో తీర్పునిచ్చింది. పన్నులు విధించే అధికారం కాంగ్రెస్‌కు మాత్రమే ఉంటుందని స్పష్టంచేసింది. సుంకాలు చెల్లుబాటు కాకపోవడంతో ఆ మొత్తం రిఫండ్ చేయాలని కోర్టు ఆదేశించింది. ఈ సుంకాలను చెల్లించిన వ్యాపార సంస్థలు, దిగుమతిదారులు ఈ రిఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ట్రంప్ వెలువరించిన ఉత్తర్వుల అనంతరం 3.30 లక్షల మంది దిగుమతిదారులు దాదాపు 166 బిలియన్ డాలర్లను సుంకాల రూపంలో చెల్లించారు. ఇందులో 56,497 మంది దిగుమతిదారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వారికి వడ్డీతో కలిపి సుమారు 127 బిలియన్ డాలర్లు ప్రస్తుతం వాపసు ఇవ్వడానికి ట్రంప్ సర్కారు సిద్ధమవుతోంది. సాంకేతిక సమస్యల వల్ల కొంత ఆలస్యం జరగొచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ఇటీవల చెల్లించిన సుంకాలను ముందుగా వాపస్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంటే తొలుత చెల్లించిన వారికి ఆలస్యం కానుంది. దిగుమతిదారులు తాము పొందిన రిఫండ్‌ను వినియోగదారులకు పంచాల్సిన అవసరం లేదు. అయితే, ఫెడ్‌ఎక్స్ వంటి కొన్ని సంస్థలు మాత్రం తమ కస్టమర్లకు ఈ ప్రయోజనాన్ని బదిలీ చేస్తామని వెల్లడించడం గమనార్హం.

## పరీక్షల వేళ కట్టుదిట్టమైన భద్రత

-మొదటిపేజీ తరువాయి

ఏప్రిల్ 20వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ప్రత్యేక నిబంధనలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 200 మీటర్ల పరిధిలో గుమిగూడటానికి నిషేధం విధిస్తున్నట్లు సైబరాబాద్ సీపీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులుగా గూడటం నిషేధమని తెలిపారు. పరీక్షా కేంద్రాల దగ్గర వందమీటర్ల పరిధిలో జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు మూసివేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ ఉత్తర్వులు అమలు అవుతాయని వెల్లడించారు. పోలీస్, సైనిక సిబ్బంది, హోం గార్డులకు ఈ ఉత్తర్వుల నుంచి మినహాయింపు ఉంటుందని అన్నారు. విద్యాశాఖ ఫ్లయింగ్ స్క్వాడ్ విధులకు అనుమతి ఉంటుందని, అలాగే అంత్యక్రియల ఊరేగింపులకు మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్తర్వులు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీపీ రమేశ్ స్పష్టం చేశారు.

## కావాలనే రేంవత్ సభకు పోటీ

-మొదటిపేజీ తరువాయి

జీవన్ రెడ్డికి కేసీఆర్ ఏం ఆశలు చూపించారో అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ అనే పులి ఫాం హౌస్‌కే పరిమితమైందని విమర్శించారు. పులి తిన్న ఆవుల గురించి బయట పెడతామని ఆయన స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కేసీఆర్‌ను దగ్గర నుంచి చూస్తేనే జీవన్ రెడ్డికి ఆయన కథేమిటనేది అర్థమవుతుందన్నారు. జీవన్ రెడ్డి చేస్తున్న విమర్శలు ఆయన ఎమ్మెల్యే, ఎంపీగా పోటీ చేసినప్పుడు కనిపించ లేదా? అని ఆయన్ని సూటిగా ప్రశ్నించారు. మేడిగడ్డలో కేసీఆర్ చేసిన మోసాలపై జీవన్ రెడ్డే తమకు పాఠాలు చెప్పారని ఈ సందర్భంగా టీ పీసీసీ చీఫ్ గుర్తు చేసుకున్నారు. అలాంటి జీవన్ రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి కోరస్ ఇస్తున్నాడని విమర్శించారు. గతంలో కేకే, డీఎస్ లాగే జీవన్ రెడ్డి కూడా బాధపడుతారని చెప్పారు. రేవంత్ రెడ్డిని తెలంగాణ ప్రజలు కోరుకున్నారని స్పష్టం చేశారు. రేవంత్ పోవాలి మార్పు రావాలి అనే హక్కు జీవన్ రెడ్డికి ఎక్కడిదని అంటూ ఆయనపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నిప్పులు చెరిగారు.

# కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్న సిఎం

-మొదటిపేజీ తరువాయి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం రూ.198 కోట్లతో చేపట్టబోయే ఆలయ అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి , మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ పనులపై ఈ పర్యటనలో ఆయన ప్రధానంగా దృష్టి సారించారు. కాళేశ్వరం చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. రేవంత్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఆలయ ప్రాంగణంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన భూమి పూజ చేశారు. భక్తుల సౌకర్యార్థం కాళేశ్వరం క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వం సూచనప్రాయంగా వెల్లడించింది.

ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ తిదితరులు పాల్గొన్నారు. ఆలయ దర్శనం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా మేడిగడ్డ బ్యారేజ్ వద్దకు చేరుకున్నారు. గత కొంతకాలంగా వివాదాస్పదంగా మారిన మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటు, ప్రస్తుత స్థితిగతులు , పునరుద్ధరణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బ్యారేజ్ మరమ్మత్తులు ఎంతవరకు వచ్చాయి, వర్షాకాలం లోపు చేపట్టాల్సిన రక్షణ చర్యల గురించి ఇంజనీరింగ్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై గత ప్రభుత్వంపై విమర్శలు చేసిన నేపథ్యంలో, స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డను సందర్శించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రాజెక్టు భద్రత, భవిష్యత్తు కార్యాచరణపై ఈ పర్యటన ద్వారా ఆయన అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు. సీఎం పర్యటన దృష్ట్యా పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు , ఉన్నతాధికారులు ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.

# తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేశారు

-మొదటిపేజీ తరువాయి

సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీల విలువలను కాదని, పూర్వీకుల మాట పక్కన పెట్టి అహంకారంతో, దౌర్జన్యంతో పాలన చేశారని మంత్రి అన్నారు. ఒక్కొక్కరిపై వందల కేసులు పెట్టి, కబ్జా కోరులు కబ్జా చేసిన స్థలంలో మీటింగ్ పెట్టి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని తుమ్మల వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌లో కాలేశ్వరరావు అనే హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారం లో ఉందని, ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో మాజీ మంత్రి మాట్లాడుతున్నారని విమర్శించారు. టీఆర్ఎస్‌లో గతంలో జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న అవమానాలతో ఆయన మానసిక స్థితి సరిగా లేదన్నారు. హరీశ్ రావు మానసిక వేధనతో బాధపడుతున్నారని, అది దౌర్భాగ్యమో లేక మరేదైనా కావచ్చని మంత్రి అన్నారు. ఆయనకు ఒక్కటే పని.. ఎక్కడికి వెళ్లినా ఒకే ఆవు కథ, ఒకే రికార్డింగ్ క్యాసెట్ వినిపించడమని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పదవి పోయిన బాధలో, అస్తిత్వంతో టీఆర్ఎస్ నాయకులు ఇతర పార్టీలను విమర్శిస్తున్నారని తుమ్మల తెలిపారు. 'మీ అహంకారంతో రాష్ట్రంలో వ్యవస్థలను సర్వనాశనం చేశారు. మీరు, మీ కుటుంబం, మీ తాబేదారులు రాష్టాన్ని దోచుకున్నారు' అని ఆరోపించారు. ప్రజలు అధికారానికి దూరం పెట్టినా బీఆర్ఎస్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు. సీతారామ సాగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ లేదన్నారు. 'సీతారామ నా రాజకీయ ఆకాంక్ష.. నా జీవిత లక్ష్యం' అని స్పష్టం చేశారు. పూజ్యులు రాజశేఖర్ రెడ్డి దుమ్ముగూడెం పేరుతో పనులు చేపట్టారని.. ఆయన మరణానంతరం ఆగిపోయిందని చెప్పారు. కేంద్రం, సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా రూ.8 వేల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. బ్యాలెన్స్ రిజర్వాయర్ ఉండాలంటే కాదని.. గోదావరినే రిజర్వాయర్‌గా చూపించారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ చేపట్టిన ప్రాజెక్ట్ డిజైన్ లోపభూయిష్టంతో, కమిషన్ల కోసం అవసరమైన పనులు మాత్రమే చేపట్టారని మంత్రి విమర్శించారు. తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వంద కోట్లతో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌లో నింపామన్నారు. సత్తుపల్లి టన్నెల్‌కు రేవంత్ రెడ్డి రూ.1500 కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. కనీసం హెడ్ వర్క్స్ లిఫ్ట్ కూడా బీఆర్ఎస్ పూర్తి చేయలేకపోయిందని.. వారి నిర్వాకంతో జూలూరుపాడు టన్నెల్‌కు ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకురావాల్సి వస్తోందని చెప్పారు. ఎన్నికల ముందు వందల పనులకు శంకుస్థాపన చేసి ప్రజలను మోసం చేశారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి పెద్ద మనస్సుతో ఆ పనులన్నీ పూర్తి చేయిస్తున్నారని వివరించారు. హరీశ్ హెల్త్ మినిస్టర్‌గా తన పోర్ట్‌ఫోలియోలో సీఎం రిలీఫ్ ఫండ్ దండుకున్నారని, చివరకు దళిత బంధు కూడా దోచుకున్నారని ఆరోపించారు. 'మీ దోపిడీ, అవినీతిని గుర్తించి ప్రజలు మీకు చరమగీతం పాడారు. బతికి ఉండగా మీరు అధికారంలోకి రారు' అని స్పష్టం చేశారు. 'హరీశ్‌కు అక్కడ టీఆర్ఎస్‌లో స్థానం లేదు. మొన్న వరంగల్ మీటింగ్‌లో కూడా నిన్ను పక్కన పెట్టారు. కనీసం నీ ఫోటో కూడా వరంగల్‌లో లేదు. కాలేశ్వరరావు పేరు పెట్టుకున్న నీకు కాలేశ్వరం ప్రారంభోత్స వానికి కనీసం పిలుపు లేదు. అక్కడ నీకు చోటు లేదు. రెండేళ్ల క్రితం మంత్రివర్గంలో నీ పేరు లేదని గుర్తు చేశారు. రుణ మాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ చరిత్ర సృష్టించారని మంత్రి తుమ్మల వెల్లడించారు. 21 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమయ్యాయని తెలిపారు. రుణ మాఫీపై విమర్శలు చేసే హక్కు హరీశ్‌కు లేదన్నారు. భారతదేశంలో రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. కబ్జాలు, కమిషన్ల గురించి బీఆర్ఎస్‌కు తెలిసినంత ఏ పార్టీకి తెలియదన్నారు. సిద్ది పేటలో ఆరు నెలల్లో అత్యాధునిక టెక్నాలజీతో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించామని చెప్పారు. భవిష్యత్తులో కూడా తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తామని తెలిపారు. అవినీతి పరుల విమర్శలు, శాపనార్థాలు పట్టించుకోమని స్పష్టం చేశారు. రెండేళ్ల పాలనలో అసాధ్యాన్ని సుసాధ్యం చేశామని, రాష్ట్రంలో అన్ని వర్గాలు, అన్ని జాతులకు న్యాయం చేస్తున్నామని చెప్పారు. రాష్టాన్ని సస్యశ్యామలం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన జీవన్ రెడ్డి... కండువా కప్పి ఆహ్వానించిన కేసీఆర్

-మొదటిపేజీ తరువాయి

జగిత్యాల మాజీ శాసనసభ్యుడు జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మినీస్టేడియంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సుమారు 40 మంది తన ముఖ్య అనుచరులతో కలిసి ఆయన 'కారు' ఎక్కారు. ఈ సభకు జగిత్యాల నుంచే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు తరలి వచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారని, కానీ అసలు గతంలో ఇచ్చిన వాటిని కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ ఈరోజు జగిత్యాలకు వస్తున్నారని తెలిసి, నిన్నటి వరకు నిద్రపోయిన రేవంత్ రెడ్డి ఈరోజు మేడిగడ్డకు వచ్చారని విమర్శించారు.ఎస్ఎల్‌బీసీ నిర్మాణ దశలో కుంగిపోతే 8 మంది కార్మికుల శవాలను కూడా వెలికి తీయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మేడిగడ్డలో రెండు పిల్లర్లు కూలినందుకు ఎంతో రాద్ధాంతం చేశారని, మరి దానిని ఎందుకు బాగు చేయలేదని ప్రశ్నించారు. "నేను ఏదో ఆశించి ఈరోజు బీఆర్ఎస్ పార్టీలో చేరలేదు" అని స్పష్టం చేశారు. ఈ రాష్ట్రానికి పట్టిన శని, పీడ విరగడ కావాలని, నాయకత్వ మార్పు కావాలని తాను పార్టీ మారానని చెప్పారు. తన నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో అన్నీ చూశానని అన్నారు.

## కేసీఆర్ జగిత్యాల సభకు హరీశ్ రావు గైర్హాజరు

-మొదటిపేజీ తరువాయి

ఇందుకోసం సాయంత్రం ఎర్రవల్లి ఫాంహౌస్ నుంచి ఆయన బయలు దేరనున్నారు. అయితే, పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఈ సభకు కీలక నేత, మాజీ మంత్రి హరీశ్ రావు గైర్హాజరు కావడం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్టీ ముఖ్య నేతలంతా జగిత్యాల సభ ఏర్పాట్లలో నిమగ్నమై ఉండగా, హరీశ్ రావు మాత్రం పార్టీ నేతలు బి. వినోద్ కుమార్, వద్దిరాజు రవిచంద్రతో కలిసి హుటాహుటిన ఢిల్లీకి పయనమయ్యారు. కేసీఆర్ సభ జరుగుతున్న రోజే ఈ కీలక నేతలు ఢిల్లీకి వెళ్లడం వెనుక బలమైన కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా రెండు కీలకమైన న్యాయపరమైన అంశాలపై సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులతో చర్చించేందుకే ఈ పర్యటన చేపట్టినట్లు పార్టీ వర్గాల సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై విచారణ పూర్తిచేసిన ధర్మాసనం, ఈ నెల 22న తుది తీర్పును వెలువరించనుంది. ఒకవేళ తీర్పు ప్రతికూలంగా వస్తే వెంటనే సుప్రీంకోర్టులో సవాల్ చేసేందుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానే ముందస్తుగా న్యాయవాదులతో మంతనాలు జరిపేందుకు హరీశ్ రావు బృందం ఢిల్లీకి వెళ్లినట్లు తెలుస్తోంది. దీంతో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులో స్పీకర్ తీర్పు అనంతరం చేపట్టాల్సిన న్యాయపరమైన కార్యాచరణపై కూడా ఈ పర్యటనలో చర్చిస్తున్నట్లు సమాచారం. ఓవైపు కేసీఆర్ బహిరంగ సభ ద్వారా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపే ప్రయత్నం చేస్తుండగా, మరోవైపు కీలక నేతలు న్యాయపోరాటాలకు సిద్ధం కావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. జగిత్యాల సభను విజయవంతం చేసేందుకు కేటీఆర్‌తో పాటు ఇతర ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు భారీగా జన సమీకరణ చేపట్టారు.

## బిఆర్ఎస్‌లో జీవన్ రెడ్డి ఒక్కరోజు విఐపి మాత్రమే

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ భవిష్యత్తు అంధకారంలో ఉందని ఎంపీ చామల కిరణ్ రెడ్డి అన్నారు. జీవన్ రెడ్డి బిఆర్ఎస్‌లో ఒక్కరోజు విఐపి మాత్రమేనని అన్నారు. జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరడం వలన లాభం కంటే నష్టమే ఎక్కువని ఎంపీ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరడం వాళ్ల కార్యకర్తలకే ఇష్టం లేదని తెలిపారు. జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మాట్లాడారని విమర్శించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ సముచిత స్థానం ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ పార్టీలో జీవన్ రెడ్డి ఒక్క రోజు మాత్రమే వీఐపీ అంటూ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన సీనియర్ నేతల పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు. జీవన్ రెడ్డిని చేర్చుకుని కాంగ్రెస్ బలహీన పడిందని చెప్పే ప్రయత్నం బీఆర్ఎస్ చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ మునిగిపోయే పడవ అంటూ ఎంపీ చామల కిరణ్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇకపోతే మాజీ మంత్రి హరీశ్ రావు ఢిల్లీ టూర్‌పై ఎంపీ చామల కిరణ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీలో ముసలం మొదలైందన్నారు. జీవన్ రెడ్డి పార్టీలో చేరడం బీఆర్ఎస్ నేతలకు ఇష్టం లేదన్నారు. జీవన్ రెడ్డిని ఎప్పుడూ హరీశ్ రావు పార్టీలోకి ఆహ్వానించలేదని తెలిపారు. జీవన్ రెడ్డి ఇంటికి కేటీఆర్ వెళ్లినప్పుడు హరీశ్ వెళ్లలేదని అన్నారు. రెండవ సారి జగిత్యాలకు వెళ్లినప్పుడు కేటీఆర్.. హరీశ్ రావు ఇంటికి వెళ్లి బ్రతిమిలాడి తీసుకువెళ్లారంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఇంటికి జీవన్ రెడ్డి వచ్చినప్పుడు కూడా హరీశ్ రావు వెళ్లలేదని ఎంపీ తెలిపారు. కవిత బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చి కొత్త పార్టీ పెట్టుకున్నారని అన్నారు. కేసీఆర్ సంవత్సరం తర్వాత ఫామ్‌హౌస్ నుంచి బయటకు వస్తుంటే హరీశ్ రావు ఢిల్లీ వెళ్లారంటూ వ్యాఖ్యానించారు. హరీశ్ రావు ఢిల్లీలో ఎవరిని కలిసి మాట్లాడారు అనేది త్వరలో బయటకు వస్తుందన్నారు. హరీశ్ భవిషత్తు ప్రణాళికలు ఏంటి అనేది ప్రజలకు తెలుసన్నారు.

# ఆదివాసుల భూ సమస్య పరిష్కరించాలి

**-ప్రజాదర్బార్లో కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన గొండ్వాన సంక్షేమ పరిషత్...**

వెంకటాపురం తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 20

ఏజెన్సీ ప్రాంతంలో ఏండ్ల తరబడి ఆదివాసులు భూములను సాగు చేస్తూ ఉన్నప్పటికీ వాళ్లకి ఎలాంటి హక్కు కల్పించడం లేదని అధికారులపై గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మండిపడ్డారు.సోమవారం ఐటీడీఏ కార్యాలయం నందు జిల్లా అధికారుల ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ చేయడం జరిగింది. ఈ సంధర్భంగా గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి,ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ కలెక్టర్ దివాకర్ ను కలసి ఏజెన్సీ ప్రాంత భూ సమస్యలపై మెమోరండం ఇవ్వడం జరిగింది. అనంతరం జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ. వెంకటాపురం మండలం కొమరం భీం కాలనీ ఆదివాసులు ఏళ్ల తరబడి భూమిని తాగు చేస్తున్నప్పటికీ ఫారెస్ట్ అధికారులు ఆదివాసులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో ఈ భూమిపై గిరిజనేతరులు ఎన్ని ఇబ్బందులు పెట్టిన వాళ్లని ఎదుర్కొని ఈనాడు ఆ భూమిని సాగు చేసే క్రమంలో ఫారెస్ట్ అధికారులు ఇది మా భూమి అంటూ చెప్పడం విడ్డూరం అన్నారు. వాడగూడెం (జి)సర్వే నెంబర్ 27 లో దాదాపు 140 ఎకరాలు రెవిన్యూ భూమి ఉన్నప్పటికీ,ఆ భూమిని రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవడంలో ఎందుకు వెనకడుగు వేస్తున్నారో అర్థం కావడం లేదని ఆయన ఎద్దేవ చేశారు. అదే సర్వే నెంబరు 27 భూమిలో గిరిజనేతరులకు పహాని రికార్డులు ఎంటర్ చేస్తుంటే ఫారెస్ట్ అధికారులు దిక్కులు చూస్తున్నారా.. అని ఆయన మండి పడ్డారు. ఫారెస్ట్ భూములలో అనేకమంది గిరిజనేతరులు అక్రమ పట్టాలు పొందుతుంటే చోద్యం చూస్తున్నారు తప్ప వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తేల్చి చెప్పాలని సవాల్ చేశారు. కొమరం భీం కాలనీ ఆదివాసుల భూ సమస్యపై ఫారెస్ట్ అధికారుల వైఖరి మార్చుకోకపోతే త్వరలో ఫారెస్ట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అర్హులైన ప్రతి ఆదివాసికి సాగు చేసే హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు తురస చంటి, కొమరం భీం కాలనీ ఆదివాసులు రమేష్ సంతోష్ లక్ష్మయ్య రాజేష్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-ప్రజావాణికి 218 దరఖాస్తుల రాక**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి , ఏప్రిల్ 20, తెలంగాణ పత్రిక

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 218 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఏఓ కలెక్టరేట్, తహసీల్ ఆఫీస్ బోయినపల్లి, చందుర్తి, గంభీరావుపేట, ఎంపీడీఓ ఇల్లంతకుంట, విద్యాశాఖ, లీడ్ బ్యాంక్ మేనేజర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, డీ, ఈ సెక్షన్ సూపరిండెంట్, జీజీ హెచ్ సిరిసిల్ల, పశు వైద్య సంవర్ధక శాఖ, అటవీ శాఖ, జిల్లా వైద్యాధికారి, మైనార్టీ సంక్షేమ శాఖ, ఎక్సైజ్ అధికారికి ఒకటి చొప్పున వచ్చాయి. ఎంపీడీఓ బోయినపల్లి, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, ఆర్డీఓ సిరిసిల్లకు -2 చొప్పున, చేనేత జౌళి శాఖ, ఎంపీడీఓ చందుర్తి, ఎస్పీ కార్యాలయం, తహసీల్ ఆఫీస్ కోనరావుపేట, జిల్లా పౌర సరఫరాల అధికారి, డీటీసీపీఓ, నీటి పారుదల శాఖకు -3 చొప్పున, తహసీల్ ఆఫీస్ ఇల్లంతకుంట, విద్యుత్ శాఖ, ఎస్డీసీ, తహసీల్ ఆఫీస్ ముస్తాబాద్, తహసీల్ ఆఫీస్ వేములవాడ, వేములవాడ రూరల్, ఎల్లారెడ్డిపేటకు - 4 చొప్పున, ఎంపీడీఓ కోనరావుపేట, తంగళ్ళపల్లి, మున్సిపల్ వేములవాడకు -- 5 చొప్పున, ఆర్డీఓ వేములవాడకు -6, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, తహసీల్ ఆఫీస్ సిరిసిల్లకు -- 7 చొప్పున, ఉపాధి కల్పనా శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి 13 చొప్పున, తహసీల్ ఆఫీస్ తంగళ్ళపల్లికి -11, గృహ నిర్మాణ శాఖకు -31, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు -35 వచ్చాయి.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చర్యలు






**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి , ఏప్రిల్ 20, తెలంగాణ పత్రిక

విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సంక్షేమ వారోత్సవాలను ముస్తాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో కిచెన్ అండ్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కలిసి సోమవారం ప్రారంభించారు. కిచెన్, డైనింగ్ హాల్ ఆవరణ, ఫ్రీజర్లు పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు సంక్షేమ వారోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు. విద్య శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వద్ద నిర్వహిస్తున్నారని, విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నారని వివరించారు. ఇప్పటికే డైట్ చార్జీలు 40 శాతం పెంచామని, కాస్మొటిక్ ఛార్జీలు 200 శాతం పెంచామని గుర్తు చేశారు. మెనూ చార్ట్ ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నా మని వెల్లడించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ తదితర వసతులు ప్రజా ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. విద్యార్థులు మంచిగా చదివి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని ఆకాంక్షించారు. త్వరలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, పాఠశాల విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందుబాటులోకి రానుందని వెల్లడించారు. ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలి విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారాన్ని నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలు, హాస్టళ్లకు ప్రత్యేక అధికారులుగా మండల, జిల్లా అధికారులను ఇప్పటికే నియమించామని, వారు రోజు తమ పరిధిలోని విద్యాలయాల్లో మధ్యాహ్న భోజనం చేసి, పరిసరాలు పరిశీలించి.. నివేదిక అందిస్తున్నారని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఇప్పటికే పారిశుధ్య పనులు, ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించామని, అరైవ్.. అలైవ్ కార్యక్రమాలు, రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించామని, డ్రైవర్లకు కంటి పరీక్షలు, సీపీఆర్, ప్రాథమిక చికిత్స పై అవగాహన, శిక్షణ ఇప్పించామని తెలిపారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మతు పనులు చేపడుతామని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించాలని, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో కూరగాయలు, పండ్లు స్వచ్ఛంగా ఉండేలా .. పోషక విలువలు ఉండేలా ఫ్రీజర్లు అందించామని తెలిపారు.విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రాఘవేందర్, తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీవో లచ్చాలు, విద్యాలయం ప్రత్యేక అధికారి, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, జీసీడీఓ పద్మజ, సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హుల్గేరా గ్రామంలో బసవేశ్వర జయంతి వేడుకలు



తెలంగాణ పత్రిక జహీరాబాద్(ప్రతినిధి) ఏప్రిల్ 20,

జగదో ధారకుడు సంఘసంస్కర్త మహాత్మా బసవేశ్వర జన్మదిన వేడుకలు రైకోడ్ మండలంలోని హుల్గేరా గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. సకల మత స్థాపకుడు బసవేశ్వరుడు. బసవేశ్వరుడు కులమత అనే భేదము లేకుండా అందరూ ఏకతాటిపై ఉండాలని కుల వ్యవస్థను నిర్మూలించి అందరూ కలిసికట్టుగా ఉండాలని పోరాటం చేసిన మహనీయుడు మహాత్మా బసవేశ్వరుడు సతీసహగమనం బాల్యవిహాలను నిర్మూలించడానికి పోరాటం చేసిన మహనీయుడు బసవేశ్వరుడు అలాంటి మహనీయుని జయంతి వేడుకలు ఈరోజు హులగేరా గ్రామంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హులగేరా గ్రామ సర్పంచ్ గొల్ల నర్సింలు, మైసమ్మ దొడ్డి శ్రీనివాస్, లింగాయత్ కమిటీ అధ్యక్షులు రవి పటేల్, గ్రామ యువత అధ్యక్షులు బరండీబీ దత్తు పటేల్, గ్రామ ఉపాధ్యక్షులు శరణప్ప పటేల్, మండల లింగాయత్ కమిటీ నాయకులు బిరాధర్, సంతోష్ పటేల్, గడిల ముకుందు రావు పటేల్ ముదిరాజ్ శేఖర్, ముదిరాజ్ పరమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఆత్మకూరులో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



ఆత్మకూరు ఏప్రిల్ 20,( తెలంగాణ పత్రిక)

ఆత్మకూరు మండల కేంద్రంలో నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు మరుగిద్దె రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పరకాల నియోజకవర్గ బాధ్యులు కందుకూరి నరేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో దామెర మండల అధ్యక్షుడు నల్ల రవి, మండల ఉపాధ్యక్షుడు సిద్దోజు రాజమౌళి, యువ నాయకులు కొక్కరకొండ కుమారస్వామి, దండుగుల అశోక్, దేవా, యాకూబ్, అనంతరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడుతూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## దశలవారీగా నిరుపేదలకు ఇండ్లు మంజూరు

**- ఎమ్మెల్యే రామారావు పటేల్**



ముధోల్:20ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ను దశలవారీగా మంజూరు చేస్తుందని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జడల రాజేశ్వర్ నూతన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సొంత టి కళను సహకారం చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే నూతన ఇందిరమ్మ లబ్ధిదారులు రాజేశ్వర్, కిషన్ లకు అభినందనలు తెలిపారు. దీంతో ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు.అదే విధంగా దత్త మందిర ఆలయంలో ఎమ్మెల్యే పూజలను నిర్వహించి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, వీడిసి అధ్యక్షులు విట్టల్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఈవో అన్వర్ అలీ,మాజీ జెడ్పిటిసి లక్ష్మి నర్సా గౌడ్,మాజీ సర్పంచ్ అనిల్, మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేష్,నాయకులు ఏజాజోద్దీన్ ధర్మపూరి శ్రీనివాస్, పతంగి కిషన్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం

**-బాన్సువాడ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇంచార్జ్ కోనేరు శశాంక్**

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 20.



కోటగిరి మండల కేంద్రంలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామ పంచాయితీ వార్డు మెంబర్ మల్లెపూల నాగరాజు తండ్రి మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి, నాగరాజుకు కలిసి మనోధైర్యాన్ని కల్పిస్తూ మీ కుటుంబానికి బీజేపీ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన తండ్రి అంత్యక్రియల కోసం 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని కోటగిరి మండల అధ్యక్షులు వేముల నవీన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల బిజెపి అధ్యక్షులు వేముల నవీన్ ఆలపాటి హరికృష్ణ జనరల్ సెక్రెటరీ కొత్తపల్లి సాయికుమార్ గౌడ్ విష్ణు బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరిలో చలివేంద్రం ప్రారంభించిన కోనేరు శశాంక్

**-శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో**



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 20.

కోటగిరి మండల కేంద్రంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం వేసవికాలంలో బాటసారులకు దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛందంగా చలివేంద్రం ప్రారంభించారు, కోనేరు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఎన్నారై కోనేరు శశాంక్, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు బర్ల మధుకర్ కలసి ప్రారంభించారు, ఈ సందర్భంగా రామకృష్ణ సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలు మరువలేనివని కొనియాడారు . ప్రతి సంవత్సరం గత 15 సంవత్సరముల నుండి నిర్విరామంగా స్వచ్ఛందంగా సేవలందించడం అభినందనీయమని శశాంక్ పేర్కొన్నారు, మల్లారెడ్డి శ్వేత శ్రీనివాస్ రెడ్డి దంపతుల కుమార్తె చిరంజీవి చందన హైదరాబాద్, వివేకానంద పాఠశాల కోటగిరి వారి సౌజన్యంతో మజ్జిగ , చల్లటి మంచినీరు పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు శివ శ్రీనివాస్ తెలిపారు. అనంతరం సర్పంచ్ బర్ల మధుకర్ ను, ఎన్నారై కోనేరు శశాంక్ ను శ్రీ వివేకానంద పాఠశాల యాజమాన్యం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయుడు గర్దాస్ గంగాధర్ గోగునేని హనుమంతరావు కన్నం దావులయ్య ఎంపిటి ముజాఫర్ బేగ్ శ్రీ వివేకానంద పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులారా.. ఉచితంగా మోడ్రన్ విలేజ్ లో కంప్యూటర్ విద్యను నేర్చుకోండి..

**-యుఫ్ టీవీ సీఈఓ పాడి ఉదయ్ రెడ్డి..**



వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 20 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలో మోడ్రన్ విలేజ్ విజన్ సంస్థ ద్వారా ఉచితంగా 16 సంవత్సరాలుగా కంప్యూటర్ ట్రైనింగ్ ద్వారా టెక్నికల్ స్కిల్స్ నేర్పిస్తూ, పేదలకు ఉపాధిగా మార్గాలను చూపెడుతూ, విద్యార్థులకు వేసవి సెలవుల్లో సైతం కంప్యూటర్ విద్యపై అవగాహన కోసం సమ్మర్ క్యాంపు నిర్వహణ జరుగుతుందని తెలియజేస్తూ, యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ్ మాట్లాడుతూ... కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసినప్పుడు నుండి ఎన్నో వేల మంది విద్యార్థులు నిరుద్యోగ యువత కంప్యూటర్ శిక్షణ పొంది ప్రయోజకులయ్యారని, గ్రామీణ ప్రాంత విద్యార్థులు కంప్యూటర్ శిక్షణ నేర్చుకోవాలని విద్యార్థిని, విద్యార్థులు మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఎదురుగావున్నా, మోడ్రన్ విలేజ్ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో సంప్రదించాలని ప్రకటనలో తెలియజేశారు. వీణవంకలో 16 ఏళ్లకు పైగా కంప్యూటర్ విద్యను ఉచితంగా అందిస్తున్న యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ్ రెడ్డిని, పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 20 ఏప్రిల్



ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య తో కలిసి జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. ఈ సందర్భంగా (74)అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా ప్రజావాణి నిర్వహించినట్లు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గిరివాణి, ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి







**-జిల్లా కలెక్టర్,ఐటీడీఏ ఇన్‌చార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఏప్రిల్ 20:

విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, పాఠశాలలు, వసతి గృహాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, గిరివాణి, ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇన్‌చార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ ఏటూరునాగారం సమావేశ మందిరంలో ప్రజావాణి – గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను స్వయంగా కలెక్టర్‌కు అందించారు. జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖ అధికారులకు పంపిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. గిరివాణి గిరిజన దర్బార్ కార్యక్రమానికి 96, ప్రజావాణి కార్యక్రమానికి 26, మొత్తం 122 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు పాఠశాలలు, వసతి గృహాలపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం వాటిని పర్యవేక్షించి, క్షేత్రస్థాయి పరిస్థితులపై సమగ్ర నివేదికను రూపొందించాలని సూచించారు. వంటశాల, స్టోర్ రూమ్, క్యాంపస్ పరిసరాలు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి లాంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలను వెంటనే అందించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జి, ఏపీవో వసంతరావు, ఆర్డీఓ వెంకటేష్, డీడీ జనార్ధన్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ, ఐటీడీఏ ఏఓ, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు

**-బసవేశ్వరుని సందేశం ఆచరణీయం,అభ్యుదయవాది బసవేశ్వరుడు**

**-జిల్లా కలెక్టర్ నంద్ లాల్ పవర్**

సూర్యాపేట ,తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 20



కుల, లింగ, వర్ణ విభేదాలను వ్యతిరేకించిన మహాత్మా బసవేశ్వరుని తత్వాలు దేశవ్యాప్తంగా ప్రభావం చూపాయని సూర్యాపేట జిల్లా కలెక్టర్ నంద్ లాల్ పవార్, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద బసవేశ్వరుని జయంతిని ఘనంగా నిర్వహించారు. బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాల వేసి జేసీ నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ శతాబ్దపు తత్వవేత్తగా బసవేశ్వరుడు సమానత్వాన్ని బోధించారని, అనుభవ మంటపం స్థాపించారని అన్నారు.మనుషులందరూ ఒకటే, కులాలు, ఉపకులాలు లేవన్న మహాత్మా బసవేశ్వరుని సందేశం ఆచరణీయమని అన్నారు.ప్రతి ఒక్కరూ బసవేశ్వరుని ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోలగాని బాలు గౌడ్,మున్సిపల్ కౌన్సిలర్లు, నాగుల వాసు, బైరబోయిన శ్రీను,వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షుడు వల్లెం శేఖర్, వీరశైవ లింగాయత్ లింగ బలిజ కులస్తులు, బిసి వెల్ఫేర్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బసవేశ్వర 893వ జయంతోత్సవం

**-వృత్తిని దైవకార్యంగా భావించి కష్టపడి పనిచేయటమే నిజమైన దేశభక్తి**

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 20 ఏప్రిల్



వృత్తిని దైవకార్యంగా భావించి కష్టపడి పనిచేయటమే నిజమైన దేశభక్తి అని బసవన్న గారి సందేశం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ తరఫున నిర్వహించిన బసవేశ్వర 893 వ జయంతోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా అధికారులు వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి కలెక్టర్ బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. బసవేశ్వరుడు సాంప్రదాయక సమాజంలో కుల, మత భేదాలకు వ్యతిరేకంగా పోరాడిన ఒక అభ్యుదయ వాది అని తెలిపారు మానవతా విలువలను ఆచరణలో పెట్టడం ద్వారా ఆ మహనీయుడి ఆశయాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. కష్టపడి పని చేయడమే నిజమైన దేశభక్తి అనే బసవన్న గారి సందేశం నేటికీ కాలానుగుణ ఔచిత్యాన్ని చాటి చెబుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ మెదక్ జిల్లా లింగాయత్ సమాజం అధ్యక్షుడు లింగన్న గారి మల్లప్ప గౌరవ అధ్యక్షులు పి.డి ఆనందం జిల్లా జనరల్ సెక్రెటరీ వీరేశం కోశాధికారి ప్రభు కుమార్ శెట్టి శ్రీకాంత్ తప్ప నత్తటి సందీప్ కుమార్ తదితరులు వీరశైవ లింగాయత్ సభ్యులు పాల్గొన్నారు.

## జాజుల లింగం గౌడ్ జన్మదినం సందర్బంగా ఏరియా ఆసుపత్రిలో పండ్లు, బ్రేడ్లు పంపిణీ





**-బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్**

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 20:(తెలంగాణ పత్రిక):-

గత రెండు దశబ్దాలుగా పైగా బీసీల కోసం, బడుగు బలహీన వర్గాల కొరకు నిరంతరం పోరాడుతున్న బీసీ ఉద్యమ నేత బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో బీసీ జేఏసీ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం రోజున రోగులకు పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ గత రెండు దశబ్దాలుగా పైగా బీసీల టైగర్, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బీసీల సమస్యలపై నిరంతరం అలుపెరుగని ఉద్యమాలు చేస్తున్న పోరాట యోధుడు బడుగు బలహీన వర్గాల ఉద్యమ గొంతుక, బలహీన వర్గాల విద్యార్థుల సమస్యలకై రాజీలేని పోరాటం చేస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ పోరాట యోధుడు బీసీలకు వారి హక్కుల కోసం చట్ట సభల్లో రాజకీయ రిజర్వేషన్ ల సంకల్పం కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న, ఏలాంటి స్వార్థం లేకుండా చేస్తున్న బీసీ ఉద్యమ నేత బడుగు బలహీన వర్గాల కోసం, నిరుద్యోగ యువత కోసం, విద్యార్థుల స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్స్ కోసం బీసీ నేత బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అలుపెరుగని పోరాట ప్రతిమ అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ::బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ యువజన జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల సుధాకర్ రజక, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి నరేష్ గౌడ్, బీసీ యువజన సంఘం పట్టణ నాయకులు సత్య ప్రకాష్ నాయుడు, బీసీ యువనాయకులు వెలిజాల సైదులు, నాయి బ్రహ్మణ, ఉరిబండి శ్రీనివాస్ యాదవ్, నరేష్, దోనేటి అశోక్, కృష్ణబాబు, బంటు సైదులు, భాషం శ్రీనివాస్, ఘంటా రాంబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత





-పాఠశాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి
-మధ్యాహ్న భోజనం నుంచి, పారిశుద్ధ్య, మరుగుదొడ్ల సమగ్ర తనిఖీ
-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 20 ఏప్రిల్

పాఠశాలలో పారిశుద్ధ్యం, నాణ్యమైన భోజనంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు. 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేటి నుంచి సంక్షేమ వారోత్సవాల నేపథ్యంలో మొదటి రోజున సంక్షేమ పాఠశాలలు, వసతి గృహాల వంట గదులు, పరిసరాలు, పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, ఆహార నాణ్యతపై అవగాహన కింద సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలో గల మైనారిటీ బాలికల పాఠశాల, మరియు వసతి గృహమును మెదక్ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి రాధిక భూపతి రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత ఉపాధ్యాయునులతో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలో మరుగుదొడ్లు , పారిశుద్ధ్యం మధ్యాహ్న భోజన పథకం అమలు విధానాన్ని కలెక్టర్ సమగ్రంగా తనిఖీ చేశారు. వంట విధానం, వంట తయారీ ప్రక్రియను పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న భోజనం శుభ్రంగా, రుచికరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. వంటకు ఉపయోగిస్తున్న పదార్థాల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సరుకులు నాణ్యతతో సరైన ప్రమాణాలతో ఉండాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాల్లో పారిశుద్ధ్యం పరిస్థితిని పర్యవేక్షించి, ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించాలని తెలిపారు. అదే విధంగా, పాఠశాలలో చేపట్టిన మూత్రశాలల ను పరిశీలించి, మరుగుదొడ్లకు డోర్ల మరమ్మత్తుల పనులు త్వరగా పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేసి విద్యా ప్రమాణాలను పెంపొందించాలని సూచించారు.ఈ తనిఖీలో సంబంధిత ఉపాధ్యాయులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు సూపర్వైజర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ

-ఎమ్మెల్యే, రాజ్ గోపాల్ రెడ్డి

చండూరు తెలంగాణ పత్రిక ఏప్రిల్ 20





గత పాలకుల పాలనలో ప్రజా సమస్యలను నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చించే స్వేచ్ఛ ఎమ్మెల్యేలు ఎంపీలకు ఉండేది కాదని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ చిన్న ప్రజా సమస్యలైనా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చించే స్వేచ్ఛ ఎమ్మెల్యేలకు ఇతర ప్రజాప్రతినిధులకు ఉందని అన్నారు. మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా పనిచేస్తున్న 357 మంది అంగన్వాడీ టీచర్లకు సూపర్వైజర్లకు మొబైల్ ఫోన్లను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంగారితో కలిసి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు... ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాలలో చదువుకుంటున్న చిన్నారులకు యూనిఫార్మ్ ను అందజేశారు... అంగన్వాడీ టీచర్లు సమాజంలో గురుతల బాధ్యతను నిర్వహిస్తున్నారని పేరుకు వాళ్లు చేసే పోస్ట్ చిన్నదైనా బాధ్యతలు మాత్రం పెద్దవన్నారు... ఆరు సంవత్సరాల లోపు బాల బాలికల ను కన్నతల్లు లాగా కంటికి రెప్పలా చూసుకుంటున్నారని వారికి ప్రభుత్వం ఎంత చేసిన తక్కువేనన్నారు.. అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి, దృష్టికి నేరుగా తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు... అనంతరం అంగన్వాడీ టీచర్లు ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్స్ని సందర్శించి సొంతంగా తయారుచేసిన పౌష్టికాహార పదార్థాలను రుచి చూశారు.. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# మహిళా డీలిమిటేషన్ బిల్లులు అంతా ఒక నాటకం

-కార్పొరేట్ శక్తుల కోసం పనిచేస్తున్న పీఎం, సీఎం పట్ల పెరుగుతున్న వ్యతిరేకత
-సిఐటియు విస్తృత సమావేశంలో జూలకంటి

మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 20:(తెలంగాణ పత్రిక):-




కేంద్రంలోని బిజెపి సర్కార్ ఇటీవల పార్లమెంట్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు డీలిమిటేషన్ బిల్లులు అంతా బిజెపి నాటకం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తెలిపారు. సోమవారం నాడు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేష్ అధ్యక్షతన సిఐటియు భవనంలో జరిగిన నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతూ వారి ప్రయోజనాల కొరకే పని చేస్తుందని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైన అమెరికా ఇరాన్ మధ్యలో జరుగుతున్న యుద్ధం గురించి ప్రధాని మోడీ మాట వరసకైనా ఖండించలేదని దీన్నిబట్టి ఆయన సామ్రాజ్యవాదాన్ని బలపరుస్తున్నట్టుగా ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన స్థాయిని మరిచి విమర్శలు చేస్తున్నారని కేరళ ప్రభుత్వంపై చేసిన విమర్శలు సమర్థనీయమైనవి కావని ఆయన అవగాహన రహిత్యానికి నిదర్శనమన్నారు. కేరళ తరహాలో రాష్ట్రాన్ని నడిపించే శక్తి లేని రేవంత్ రెడ్డి అక్కడి పాలనపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో పోలీస్ పాలన జరుగుతుందని కార్మిక వర్గ పోరాటాలు పోలీసులతో అనిచి వేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని దీన్ని కార్మికులు వ్యతిరేకించాలని కోరారు. కార్మిక వర్గ శక్తి సీఎంకు చూపిస్తారని ఆయన చౌకబారు విమర్శలు మానుకోవాలని సూచించారు. రానున్న కాలంలో కార్మికవర్గ ఉద్యమాలు ఉధృతం చేస్తామని కార్మిక శక్తిని నిరూపిస్తామని తెలిపారు. మే 1న జరిగే కార్మికవర్గ పండుగ అయిన మేడేను విజయవంతం చేయాలని ప్రతి కార్మికుడు మేడే ప్రదర్శనలో పాల్గొన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోర్టులను రద్దు చేయాలని, కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షణాధి కార్మికుల కు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అలా చేయడం వల్ల కార్మికులను మోసంచేయడమే అవుతుందని విమర్శించారు. ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాలలో పనిచేస్తున్న కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం మౌలిక వసతులు కల్పించాలని కోరారు. పని కేంద్రాలను కార్మికులకు మంచినీరు టెంట్లను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. దీంతోపాటు అసంఘటిత రంగ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్ల, మాట్లాడుతూ కార్మిక కర్షక పండుగ అయిన మేడేను గతంలో మాదిరిగా పట్టణంలో జరపాలని అందుకు కార్మికులు ఎక్కువ సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో సిపిఎం సిఐటి యు నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి, మంగారెడ్డి రవి నాయక్, భావండ్లపాడు, పరశురాములు, సీతారాములు, మసూద్ మహిళా సంఘం నాయకురాలు వరలక్ష్మి, అరుణ పాల్గొన్నారు.

# సంపూర్ణ అవగాహనతో , జనగణన విజయవంతం చేయాలి

-2027 పూర్తిగా డిజిటల్ జనగణన
-ఎన్యుమరేటర్స్ సూపర్వైజర్స్ శిక్షణలో
-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 20 ఏప్రిల్



2027 – డిజిటల్ జనగణన అని జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్ అన్నారు కౌడిపల్లి మండలంలో జిల్లా పరిషత్ పాఠశాలలో ఎన్యుమరేటర్ సూపర్వైజర్లకు జనగణన–2027 నిర్వహణలో భాగంగా మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ప్రతిమ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యుమరేటర్స్ సూపర్వైజర్లుకు దిశా నిర్దేశం చేశారు. శిక్షణలో ప్రతి అంశాన్ని అవగాహన కల్పించుకోవాలన్నారు ఈ శిక్షణ మూడు రోజులు పాటు కొనసాగుతుందని ప్రశ్నలు సమాధానాల రూపంలో జనగణన కు సంబంధించివారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ సంబంధిత ఎనిమరేటర్స్ సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



ఇల్లంతకుంట 20 ఏప్రిల్ తెలంగాణ పత్రిక

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా ఇల్లంతకుంట బస్టాండ్‌లో పండ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అన్నాడి నరేందర్ రెడ్డి, ఎర్రోజు కిషన్, కాసుపాక మైసయ్య, గడం వెంకటేష్ రాజు పాల్గొని ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు.

## షార్ట్ ఫిల్మ్ లు జీవితాలు మార్చే సందేశాత్మక చిత్రాలు కావాలి

-షార్ట్ ఫిలిం విడుదల చేసిన ఎస్సై ఆవుల తిరుపతి..



వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 20 ( తెలంగాణ పత్రిక).

వీణవంక స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఈదునూరి వర్షిత్, తన టీం కలిసి రూపొందించిన ఆపరేషన్– జి అనే షార్ట్ ఫిలిం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డ్రగ్స్ మొదట ఆసక్తిగా అనిపించవచ్చు, కానీ అవి ఆరోగ్యం, కుటుంబం, భవిష్యత్తును నాశనం చేస్తాయి. డ్రగ్స్ అలవాటు వల్ల తీవ్రమైన వ్యాధులు, మానసిక ఒత్తిడి, ఆర్థిక నష్టం, జీవిత అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. ఒక తప్పు నిర్ణయం మీ జీవితాన్ని పూర్తి గా మార్చి వేయవచ్చు. డ్రగ్స్‌కు నో చెప్పండి –జీవితానికి యెస్ చెప్పండి. మంచి స్నేహితులను ఎంచుకోండి, మీ లక్ష్యాలపై దృష్టి పెట్టండి. ఎవరికైనా డ్రగ్స్ సమస్య ఉంటే, వారికి సహాయం చేయమని ప్రోత్సహించండి.తెలివిగా ఉండండి. సురక్షితంగా ఉండండి. డ్రగ్స్‌కు దూరంగా ఉండండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆధర్శ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ ఈదునూరి నవీన్, వార్డు సభ్యులు చుక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొన్న పిడి



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 20.

కోటగిరి మండలంలోని ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా హౌసింగ్ పీడీ గంగాధర్ ఎత్తొండ వల్లభాపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుల ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారుల ఇండ్లు సకాలంలో పూర్తి చేసుకోవాలనీ లబ్ధిదారులకు సూచించారు.వల్లభాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో హౌసింగ్ పీడీ గంగాధర్ తో పాటు హౌసింగ్ ఏఈలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు శ్వేతా సూర్యకాంత్ పుష్పావతి విట్టల్ పటేల్ అధికారులు... హౌసింగ్ ఏఈ మాధవరెడ్డి ఆదర్శ గౌడ్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పశుపతినాథ్ ఆలయంలో భక్తుల పూజలు

ముధోల్:20ఏప్రిల్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలోని శ్రీ పశుపతినాథ్ ఆలయంలో కోలిగల్లికి చెందిన వరగంటి గంగా ప్రసాద్– లక్ష్మీ దంపతులు సోమవారం శివలింగానికి అభిషేక పూజలను భక్తి శ్రద్ధలతో చేసి మొక్కులను చేయించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి ప్రణీత్ మహారాజ్ ఆధ్వర్యంలో శివలింగానికి బిల్వర్చన, పాలు, వివిధ రకాల పువ్వులతో అందంగా అలంకరించి అభిషేక పుజాలను దంపతులచే నిర్వహింపజేశారు. అనంతరం శివలింగానికి కోరిన మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దశలవారీగా నిరుపేదలకు ఇండ్లు మంజూరు

-ఎమ్మెల్యే రామారావు పటేల్



ముధోల్:20ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ను దశలవారీగా మంజూరు చేస్తుందని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జడల రాజేశ్వర్ నూతన ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సొంత టి కళను సహకారం చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే నూతన ఇందిరమ్మ లబ్ధిదారులు రాజేశ్వర్, కిషన్ లకు అభినందనలు తెలిపారు. దీంతో ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు.అదే విధంగా దత్త మందిర ఆలయంలో ఎమ్మెల్యే పూజలను నిర్వహించి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, వీడిసి అధ్యక్షులు విట్టల్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఈవో అన్వర్ అలీ,మాజీ జెడ్పిటిసి లక్ష్మి నర్సా గౌడ్, మాజీ సర్పంచ్ అనిల్, మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేష్, నాయకులు ఏజాజోద్దీన్ ధర్మపూరి శ్రీనివాస్, పతంగి కిషన్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ప్రజా ట్రస్ట్ చైర్మన్ పరామర్శ



ముధోల్:20ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ గంటోళ్ల శ్రీనివాస్ ఇటీవలే ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావు పటేల్ సోమవారం ముధోల్ లో మాజీ సర్పంచ్ గంటోళ్ల శ్రీనివాస్ ను కలిసి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరిస్థితిని చూసుకోవాలని కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈయన వెంటనే సర్పంచ్ షబానా ఏజాజోద్దిన్, మాజీ ఎంపీపీ సుభాష్ పటేల్, మాజీ సర్పంచ్ అనిల్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ధర్మపురి సుదర్శన్ తోపాటు తదితరులున్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీకి ఘన సన్మానం



ముధోల్:20ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ కు చెందిన పతంగి కిషన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా ఇటీవల నియమితులయ్యారు. సోమవారం ఆయనను రైతు నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, వార్డు సభ్యులు అజీజ్, ఆత్మ జిల్లా డైరెక్టర్ నల్లోల్ల పోతా రెడ్డి, నాయకులు గోవింద్ పటేల్, రాజు లు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీగా ఎన్నికైన పతంగి కిషన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రానున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలుపు కొరకు కార్యకర్తలతో కలిసి కష్టపడి పని చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం జిల్లా కార్యవర్గ సభ్యుల్లో సెక్రెటరీగా అవకాశం కనిపించినందుకు పార్టీ కోసం శయాశక్తులు కృషి చేస్తామని అన్నారు.

## వరదవెల్లి గ్రామంలో మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం వరదవెల్లి గ్రామంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు చల్లని పానీయాన్ని అందించి దాహార్తిని తీర్చే ప్రయత్నం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఆవుల లక్ష్మారెడ్డి, జనగాం లక్ష్మణ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

## జహీరాబాద్ లో మహాత్మ బసవేశ్వరుని 893 వ జయంతి ఉత్సవాలు

తెలంగాణ పత్రిక జహీరాబాద్(ప్రతినిధి) ఏప్రిల్ 20,

సోమవారం బసవేశ్వరుని జయంతి సందర్భంగా జహీరాబాద్ లోని హుగ్గెలి చౌరస్తా లో బసవేశ్వరుని విగ్రహానికి వీరశైవ లింగాయత్ సమాజ్ పెద్దలు, యువకులు,మహిళలు, పిల్లలు అందరూ కలిసి భక్తి శ్రద్ధలతో విగ్రహనికి పూలమాలలు వేసి ఆశీర్వాదలు తీసుకొని,బైక్ ర్యాలీ తీయడం జరిగింది. అనంతరం బసవేశ్వరుడు చెప్పిన వచనాలు గుర్తు చేసుకొన్నారు. 12వ శతాబ్దంలో కర్ణాటకలోని కల్యాణంలో బసవేశ్వరుడు సామాజిక విప్లవానికి నాంది పలికారు.ఆనాటి కుల వ్యవస్థను,అంటరానితనాన్ని, ఆచారాల ముసుగులో సాగుతున్న దోపిడీని ఆయన తన వచనాలతో ప్రశ్నించారు. "కాయకమే కైలాసం" అంటూ శ్రమ గౌరవాన్ని ప్రతిపాదించారు. "ఉన్నవారు ఇవ్వాలి, లేనివారు తీసుకోవాలి" అనే దాసోహ తత్వంతో సంపద పంపిణీని చెప్పారు. "" మనిషిలోని జంగముడినే దేవుడిగా చూడమన్నారు.'





స్త్రీలకు అనుభవ మంటపంలో సమాన స్థానం కల్పించి లింగ సమానత్వానికి బాట వేశారు. ఇష్టలింగాన్ని మెడలో ధరించాల్సిన వ్యక్తిగత చైతన్యానికి ప్రతీక కాస్తా ఆచారంగా మారిపోయింది. బసవన్నను శైవ మత సంస్కర్తగా పనిచేసారు. బసవ తత్వం హిందూ మతంలోని సంప్రదాయాలకు పూర్తి భిన్నమని ఆయన అన్నారు. నేడు మనకు బసవేశ్వరుడు కేవలం ఒక మత గురువు కాదు. ఆయన అన్ని మతాలకు. కులాలకు అతీతంగా సమాన హక్కుల కోసం పని చేసిన మహాత్ముడు అని గుర్తు చేసారు.

## రైతులకు మద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాలు





-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-ముస్తాబాద్ మండలం గూడెం, తంగళ్ళపల్లి మండలం తాడూర్ గ్రామంలో కొనుగోలు కేంద్రాల ప్రారంభం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20, తెలంగాణ పత్రిక

రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వ మద్దతు అందించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో ఐకేపీ ఐకేపీ ఆద్వర్యంలో, తంగళ్ళపల్లి మండలం తాడూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సోమవారం ప్రారంభించారు. కొనుగోలు కేంద్రంలో రైతుల కోసం ఏర్పాటు చేసిన టెంట్, నీటి వసతి పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. ధాన్యం తేమ శాతం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా రైతుల సౌకర్యం కోసం ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా ఇతర శాఖల ఆధ్వర్యంలో మొత్తం 239 కొనుగోలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరైన తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ పై ఇప్పటికే మార్కెటింగ్, పౌర సరఫరాల శాఖ, జిల్లా వ్యవసాయ అధికారి, సహకార శాఖ అధికారి, రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించామని గుర్తు చేశారు. కొనుగోలుకు కావలసిన ఎలక్ట్రానిక్ యంత్రాలు, గన్ని సంచులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. వేసవి నేపథ్యంలో రైతుల కోసం టెంట్లు, నీటి వసతి, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు తలారి రాణి, స్వరూపారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింగం, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ గీత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహా, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, అఫ్జల్ బేగం, తహసీల్దార్లు ఫరూఖ్, విజయ ప్రకాష్ రావు, ఎంపీడీఓ లచ్చాలు, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండల మహిళా సమైక్య సమావేశం







-ఎపిఎం సుభాష్ గౌడ్

వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రంలో శ్రీ శక్తి భవనంలో మండల మహిళా సమైక్య సమావేశం మండల సమైక్య అధ్యక్షురాలు రూప అధ్యక్షతన సోమవారం నిర్వహించడం జరిగిందని ఐకెపి ఎపిఎం సుభాష్ గౌడ్ తెలిపారు. సంఘ సభ్యుల ఉద్దేశించి ఏపిఎం సుభాష్ గౌడ్ మాట్లాడారు. 2025 -26 ఆర్థిక సంవత్సరం 369 సంఘాలకు 381.4 కోట్లు లోన్లు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. బ్యాంకు లింకేజీ ఎన్. పి. ఏ. సంఘాలు 45 ఉండగా, వారికి అమౌంటు113.64 కోట్ల ఇవ్వడం జరిగిందన్నారు. శ్రీనిధి ఎన్ పి ఏ ఉన్న సంఘాలు 101 వీరికి గాను మొత్తం అమౌంటు 88 44 311 రుణాలు తీసుకొని కట్టని సంఘాలు ఉన్నాయని తెలిపారు. మండల మహిళా సమైక్యకు ప్రభుత్వం తరపున ఆర్టీసీ బస్సు రావడం జరిగిందన్నారు. ఎన్ పి ఏ ఉన్న సంఘాలు ఈనెల లాస్ట్ వరకు తీసుకున్న లోన్లు కట్టకపోతే ఆ సంఘం సభ్యులకు ఆర్ ఆర్ ఏ ఆక్ట్ కింద నోటీసులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉద్యమ రిజిస్టర్ పై ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. అన్ని ఎస్ సి ఆర్ పి చేసే పలు అంశాల పైన మహిళా శక్తికి సంబంధించిన అన్ని అంశాల పైన చర్చించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో డి ఎం జి లాలూ నాయక్ సీసీలు సుల్తానా విజయలక్ష్మి లక్ష్మణ్ స్వప్న కార్యదర్శి భాగ్యరాణి నరసమ్మ వివోఏలు ఎమ్మెస్ ఎ గీత ఎం సి ఓ గంగాధర్ సి ఆర్ పి లు శివ అన్ని గ్రామ సంఘాల అధ్యక్షురాలు ఉన్నారు.

## పదవ తరగతి మిత్రుని కుటుంబానికి అండగా రూ 20,500 ల ఆర్థిక సహాయం

-1995-96 ఎస్ఎస్సి మిత్రబృందం..

వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 20( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం కోర్కాల్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సిపెల్లి సత్యం అనారోగ్య కారణాల వల్ల మృతి చెందగా, ఆయన మరణం కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులను తీవ్ర శోకసంద్రంలో ముంచేసింది. చిన్న వయసులోనే సత్యం మృతి చెందడం గ్రామంలో తీవ్ర విచారాన్ని కలిగించింది. ఈ దుర్ఘటన నేపథ్యంలో మానవత్వం ఇంకా సజీవంగానే ఉందని చాటి చెప్పే విధంగా సత్యం చదివిన 1995-1996 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన తోటి మిత్రులు గొప్ప మనసుతో ముందుకు వచ్చారు .స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో సత్యం తల్లి కి మొత్తం రూ 20,500 (ఇరవై వేల ఐదు వందల రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మిత్రులు ఎండీ సాహెబ్ హుస్సేన్, కర్ర కుమార్ రెడ్డి, బొబ్బల రాజీ రెడ్డి భావోద్వేగంగా మాట్లాడుతూ, "సత్యం మా బాల్య స్నేహితుడు. కలిసి చదివిన రోజుల జ్ఞాపకాలు మాకు ఎప్పటికీ మిగిలే ఉంటాయి. ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేరు. అయితే ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబానికి కొంతైనా సహాయం చేయాలని భావించి మా వంతు చేయూత అందించాము" అని తెలిపారు.సహాయం అందజేసిన సమయంలో గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొని మిత్రుల సేవాభావాన్ని ప్రశంసించారు. "ఇలాంటి స్నేహబంధం అరుదు. కష్టకాలంలో తోటి మిత్రులు



ముందుకు రావడం సమాజానికి మంచి సందేశం ఇస్తుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మిత్రులు మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, మాజీ వార్డు సభ్యులు కర్ర కుమార్ రెడ్డి, బొబ్బల రాజీరెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని మట్టి తోలకాలు.... అధికారుల పూర్తి సహకారాలు...? సామాజిక కార్యకర్త ,న్యాయవాది కర్నే రవి

-మైనర్ బాలుడి కి లైసెన్స్ నిల్... పర్మిషన్ ఫుల్...అక్రమ తవ్వకాలపై తాసిల్దార్ మౌనం...?
-ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయని అధికార యంత్రాంగం...!

తెలంగాణ పత్రిక ,పినపాక ప్రతినిధి, ఏప్రిల్ 20.

మణుగూరు మండలంలో అక్రమ మట్టి, ఇసుక తవ్వకాలు అదుపు తప్పుతున్నాయి. నిబంధనలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల కళ్లెదుటే రోజురోజుకు పెరుగుతున్న ఈ దందాపై ఎలాంటి చర్యలు లేకపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోంది. ముత్యాలమ్మ పంచాయతీ పరిధిలో సోమవారం బహిరంగంగా మట్టి తవ్వకాలు జరుగుతుండగా, గుట్ట మల్లారం పంచాయతీ పరిధిలోని ఓ ప్రైవేట్ గార్డెన్ పేరుతో భారీగా మట్టి తరలింపు సాగుతున్నట్లు సమాచారం. అనుమతులు లేకుండా జరుగుతున్న ఈ తవ్వకాలు స్థానికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ అంశంపై స్పందించిన సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి మాట్లాడుతూ మండలంలో ఎక్కడ చూసినా జెసిబిలు, ట్రాక్టర్లతో అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అధికారులకు సమాచారం ఇవ్వడానికి ఫోన్ చేస్తే కూడా స్పందించని పరిస్థితి



నెలకొంది. ఇది అధికార యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనం" అని తీవ్రంగా విమర్శించారు.లైసెన్స్ లేకుండా మైనర్ బాలుడితో వాహనాలు నడిపించడం వంటి చట్ట విరుద్ధ చర్యలు బహిరంగంగానే కొనసాగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంలో జెసిబి, ట్రాక్టర్ యజమానుల నుంచి "ప్రత్యేక బహుమతులు" తీసుకుంటున్నారనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. రెవిన్యూ శాఖ నిర్లక్ష్యం వల్ల అక్రమ తవ్వకాలపై పూర్తిగా నియంత్రణ కోల్పోయిన పరిస్థితి నెలకొంది.ఈ వ్యవహారంపై త్వరలోనే భద్రాచలం సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు




చేయనున్నట్లు కర్నే రవి తెలిపారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## కామారెడ్డి లో మహాత్మ బసవేశ్వర జయంతి

కామారెడ్డి ,ఏప్రిల్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మ బసవేశ్వర జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్ ,మధు మోహన్ మహాత్మ బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, మహాత్మ బసవేశ్వరుడు (1134–-1196) 12వ శతాబ్దానికి చెందిన గొప్ప భారతీయ తత్వవేత్త, సంఘ సంస్కర్త, కవి మరియు లింగాయత్ ధర్మ స్థాపకుడు అని పేర్కొన్నారు. కులవ్యవస్థ, లింగ వివక్షత మరియు మూఢనమ్మకాలపై పోరాడి, 'అనుభవ మంటపం' ద్వారా సమానత్వం, సత్యం మరియు శ్రమ గౌరవాన్ని ప్రచారం చేసిన మహనీయుడు అని వివరించారు. 'కాయక? కైలాస' (కష్టపడి పనిచేయడమే కైలాసం) అనే సందేశంతో శారీరక శ్రమకు, నిజాయితీకి ప్రాధాన్యత ఇచ్చిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సమాజానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అలాగే బహుజన సంఘాల నాయకులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ , బి.సి.



అభివృద్ధి అధికారి శ్రీ జయరాజ్ సహాయ అభివృద్ధి అధికారి శ్రీ చక్రధర్ బహుజన సంఘాల నాయకులు కొత్తపల్లి మల్లయ్య, బి.సి. నాయకులు నాగరాజు, లింగాయత్ సమాజ ప్రతినిధులు కపిల ప్రభాకర్ గారు మరియు ఇతర నాయకులు అశ్వక్, నరేష్, శాంతయ్య, స్వప్న, పవన్ తదితరులు, జిల్లా అధికారులు మరియు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక/దమ్మపేట(ఏప్రిల్ 20

దమ్మపేట మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద సోమవారం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ప్రజలకు మరింత సులువుగా అంగన్వాడి సెంటర్ ద్వారా సేవలందించడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు ఇవ్వడం జరిగింది అన్నారు. మొబైల్ యాప్ ద్వారా ప్రతీ రిపోర్ట్, ప్రతీ స్టాకు, ప్రతీది నమోదు చేయబడుతుంది అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఒక మంచి కార్యక్రమం శ్రీకారం చుట్టినందుకు సంతోషంగా ఉంది అన్నారు. ఎందుకంటే రేపటి నుండి ఒక మెసేజ్ రూపంలో రిపోర్ట్ పంపే విధంగా మీరు చేయబోతున్నారు అన్నారు, ఉదయం లేచిన దగ్గర నుండి సాయంత్రం పడుకునే అంతవరకు కూడా అంగన్వాడి టీచర్ల ఆలోచన అంతా కూడా పుట్టినటువంటి బిడ్డల మీద దృష్టి పెడతారు అన్నారు, అనునిత్యం ఏదైనా మెసేజ్ రూపంలో పంపాలన్నా అక్కడ కనెక్టివిటీ లేకపోవటం ఇబ్బందులు ఉండేవి. తెలంగాణ ముఖ్యమంత్రి వర్యుల సమక్షంలో అంగన్వాడీ టీచర్ల జీత భత్యాలు పెంచాలి అనే డిమాండ్ ఉంది అని అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడటం జరిగింది అన్నారు. 100 శాతం టాయిలెట్లు అంగన్వాడీ కేంద్రాలకు కట్టించడం జరిగింది అన్నారు,



పిల్లలను మంచిగా తయారు చేసే బాధ్యత మీదే అన్నారు, అమ్మ ఒడి అంటే అంగన్వాడి బడి అనే బాధ్యత మీరే అని, మీరు అంగన్వాడీ టీచర్స్ అయినందుకు నాకు తెలిసి మీరు పూర్వజన్మ సుకృతంగా భావించాలి అన్నారు. పోషణ్ పక్వాడ్ 99 రోజుల ప్రణాళికలో భాగంగా సెల్ ఫోన్లు పంపిణీ, పిల్లలకు చక్కని మీరు సర్వీస్ అందించాలని అన్నారు, పిల్లలలో వెన్నెముక, మెల్లకన్ను లోపాలను అబ్జర్వ్ చేయడం ఇంపార్టెంట్ అన్నారు, ఎందుకంటే తల్లిదండ్రుల కంటే ముందుగానే మీరు గమనించాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఎం.పి.డి.ఓ రవీందర్, కార్యదర్శి బండి అనంత కుమార్, కక్కిరాల రమేష్, రావు గంగాధరరావు, చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, సత్యనారాయణ, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, రూపా రాంబాబు, దాసరోజు సరిత రామారావు, బద్దె వెంకటలీల, ధర్మసోతు పద్మ, పూనెం పోలమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరోజు రామబ్రహ్మం, అయ్యప్ప, వనమాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవ మన పిల్లల కు వేసవి సెలవుల్లో నేర్పు దాం

-లెక్చరర్ వైద్య శేషారావు

కామారెడ్డి ,ఏప్రిల్ 20, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

వేసవి వచ్చింది అంటే చాలు ఫోన్స్,టీ.వి,లు పనికి రాని కాలక్షేపం తో పిల్లలు వృథాగా తిరుగు తారు.ఈ సమయాన్ని సమాజం కోసం ఉపయోగించి సామాజిక బాధ్యత స్పృహను తల్లిదండ్రులు, పెద్దలునేర్పాలి. సమాజానికి సేవ చేయడం ప్రతి మనిషి బాధ్యత. మన చుట్టూ ఉన్నవారికి సహాయం చేయాలి. చిన్న సహాయం కూడా పెద్ద మార్పు తీసుకు వస్తుంది. సేవ చేయడం మనసు కు ఆనందంఇస్తుంది. పేదలకు ఆహారం అందించ డం గొప్ప సేవ. ఆకలి తో ఉన్నవారిని ఆదుకోవా లి. మనకు ఉన్నదాంట్లో కొంచెం పంచుకోవాలి. ఇది నిజమైనమానవత్వం. విద్య లేకపోయిన వారికి సహాయం చేయాలి.పిల్లలకు చదువు ప్రాధాన్యం చెప్పాలి. పుస్తకాలు లేదా ఫీజు లు సహాయం చేయవ చ్చు. విద్య సమాజాన్ని మార్చేశక్తి. రక్తదానం చేయడం ప్రాణాలను కాపాడు తుంది. ఇది గొప్ప సేవ లలో ఒకటి. ఆరోగ్యంగా ఉన్నవారు ముందుకు రావాలి. ఒక రక్తదానం ఒక ప్రాణాన్ని రక్షిస్తుంది. పర్యావరణాన్ని కాపాడ డం మన బాధ్యత. చెట్లు నాటాలి మరియుసంరక్షిం చాలి. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి. స్వచ్ఛమైన వాతావరణం అందరికీ అవసరం. వృద్ధులకు సహాయం చేయాలి. ఒంటరిగా ఉన్న పెద్దలను ఆదుకో వాలి. వారి అవసరాలు గుర్తించి సహకరించాలి. గౌరవం ఇవ్వడం కూడా సేవే. అనాథలకు సహా యం చేయాలి. వారికి ప్రేమ మరియు మద్దతు అవసరం. చిన్నసహాయం కూడా వారికి ఆశను ఇస్తుం ది. సమాజం వారిని వది లేయకూడదు. శుభ్రత పాటించడం సమాజ సే వలో భాగం. మన చు ట్టూ పరిశుభ్రత ఉంచాలి. చెత్తను ఎక్కడ పడితే ఆక్కడ వేయ కూడదు. స్వచ్ఛత ఆరోగ్యాన్ని కాపాడతుం ది. విపత్తుల సమయంలో సహాయం చేయాలి. వర దలు లేదా ప్రమాదాల్లో బాధితులకు తోడుగా ఉం డాలి. ఆహారం, దుస్తులు అందించాలి. ఇది మా నవత్వానికి నిదర్శనం. జంతువులను కాపాడడం కూడా సేవే. అవి కూడా జీవులు. వాటికి ఆహారం మరియు రక్షణ ఇవ్వాలి. దయ చూపడం మన లక్షణం. అవగాహన కార్యక్రమాలు చేయాలి. ఆరోగ్యం, విద్యపై ప్రజ లకు చెప్పాలి. మంచి అలవాట్లు ప్రోత్సహించాలి అవగాహన మార్పుకు దారితీస్తుంది. సమాజంలో శాంతి కాపాడాలి. గొడవలు తగ్గించే ప్రయత్నం చేయాలి. పరస్పర గౌరవం పెంచాలి. శాంతి ఉన్న చోటే అభివృద్ధి ఉంటుంది..యువత ముందుకు రావాలి. సమాజ సేవలో భాగ స్వామ్యం కావాలి. కొత్త ఆలోచనలు తీసుకురావాలి. యువతే భవిష్యత్తు. స్వచ్ఛంద సేవా సంస్థ లతో కలసి పనిచేయాలి. కలిసి పని చేస్తే ప్రభావం ఎక్కువగా ఉంటుంది. సమిష్టి శక్తి గొప్పది. సమాజానికి మంచి ఫలితాలు వస్తాయి.చిన్న పనులతో ప్రారంభించాలి. పెద్ద మార్పు ఒక్కరోజులో రాదు. నిరంతరంగా సేవ చేయాలి. అప్పుడు నిజ మైన మార్పుకనిపిస్తుంది.

## బాల యేసు యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ

దేవరుప్పుల, ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని బాల యేసు పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జనగామ జిల్లా ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, పొదల లవ కుమార్, దాస గోనీ సుమ మాట్లాడుతూ బాల యేసు పాఠశాల యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని, అనుమతులను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా సెలవు రోజు పాఠశాలను నడుపుతున్నారన్నారు. వెరిఫికేషన్ కోసం పోయిన మండల విద్యాశాఖ అధికారి పై దాడికి ప్రయత్నించడం, దుర్భాషలాడడం, అసభ్య పదజాలంతో దూషించడం సమంజసం కాదన్నారు. సి ఆర్ పి యాకన్న ఎంఈఓ కళావతి సెల్ ఫోన్స్ లాక్కోవడం చట్ట వ్యతిరేకమన్నారు. వెంటనే కరస్పాండెంట్ జేసు రాజు పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సాత్విక్ రెడ్డి, విప్లవ్, రాజు, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

## పేదోని సొంతింటి కళ నెరవేరింది



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 20

పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టింది సొంత స్థలం ఉండి ఇల్లు లేని వారిని మొదటి ప్రాధాన్యతగా గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారు. 32 ఇండ్లు పూర్తికాగా పూర్తి కాబడిన 32 ఇండ్లు లో లబ్ధిదారులు సోమవారం గృహప్రవేశాలు పొందగా చిన్నశంకరంపేటలో గేట్ మీది సురేష్-మౌనిక దంపతుల ఇందిరమ్మ ఇంటిలో గృహప్రవేశం చేశారు అలాగే రుద్రారం గ్రామము లో హేమలత ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం చేశారు అనంతరం ఎంపీడీవో దామోదర్ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారంలోఈగృహప్రవేశాల ప్రారంభోత్సవాలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపివో వినోద్, సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి ఆకుల సంతోషి నవీన్, ఈవో ప్రదీప్ రమేష్ గౌడ్, హాజరుకాగా ఎంపీడీవో దామోదర్ ఇందిరమ్మ ఇండ్ల ను ప్రారంభించారు.

## గవ్వలపల్లిలో కొనుగోలు కేంద్రం ప్రారంభం



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 20

సోమవారం చిన్న శంకంపేట మండలం గవ్వల పల్లి లో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ భూపాల సిద్ధిరాములు, ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించాలని ఉద్దేశంతో గ్రామ గ్రామాన వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఈ కేంద్రాలలోనే వరి ధాన్యం రైతులు విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కానీ దళారులను నమ్మి వరి ధాన్యాన్ని అమ్మరాదని, మద్దతు ధర పొందాలంటే వరి కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం విక్రయించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ గంగా నరేందర్, యాదవ రావు, ఐకెపి సిసి రాజు, గోవింద్, వివో శశిరేఖ యాదగిరి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బాసటగా "జనం కోసం మనం" స్వచ్ఛంద సంస్థ

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 20



" జనం కోసం మనం" అనే స్వచ్ఛంద సంస్థ మరొకసారి మండల హద్దులు దాటి తన దాతృత్వాన్ని నిరూపించుకుంది. మణుగూరు మండలంలో నెలకొల్పిన అనేక స్వచ్ఛంద సంస్థల్లో " జనం కోసం మనం" అనే స్వచ్ఛంద సంస్థ ఉంది. పేరులో ఉన్న జనం కోసం స్వచ్ఛంద సంస్థ సభ్యులు బాధిత కుటుంబాలకు ఆపన్న హస్తం అందిస్తూ తమ సేవా గుణాన్ని చాటుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, సీతంపేట గ్రామానికి చెందిన గుండారపు సమ్మక్క (52) తీవ్ర అనారోగ్యంతో తలలో రక్తం గడ్డ కట్టగా ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించటశీతో , ప్రస్తుతం ఎంజీఎం వరంగల్ లో చికిత్స పొందుతున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన సమ్మక్కకు వైద్యం కోసం అవసరమైన ఖర్చులు భరించడం కష్టంగా మారింది. రోజువారీ కూలి పనిపై ఆధారపడే కుటుంబం కావడంతో చికిత్స ఖర్చులు భారంగా మారాయి. ఈ విషయం తెలుసుకున్న మణుగూరు పట్టణానికి చెందిన "జనం కోసం మనం" స్వచ్ఛంద సంస్థ స్పందించి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని సమ్మక్క కుటుంబ సభ్యులకు అందించింది.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు వేముల భాస్కర్, బండారు సురేష్, ఎస్కే అజారుద్దీన్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



మెదక్ జిల్లా చిన్నశంకరంపేట (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 20

చిన్నశంకరంపేట మండలం సూరారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొర్వి సురేష్ తోపాటు మరో 50 మంది సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువా కప్పి స్వాగతించారు. వారు మాట్లాడుతూ, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పరిపాలన తీరు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ , మండల పార్టీ అధ్యక్షులు సానసత్యనారాయణ, శంభుని రాజకుమార్ గౌడ్, పోతరాజు రమణ, బోయిని ప్రభాకర్, ఉదయ్. గొల్ల నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 20

ఆదివారం కురిసిన అకాల వర్షానికి మండలంలోని కామారం గ్రామంలో దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారి లక్ష్మి ప్రవీణ్.విస్తీర్ణ అధికారులు సోమవారం పంటలను పరిశీలించారు. అలాగే రోడ్డుపై ఆరబోసిన ధాన్యాన్ని అలాగే కొనుగోలు కేంద్రాలలో నీ తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించగా 15 మంది రైతుల పది ఎకరాల పంట నష్టమైందని అంచనా వేసినట్లు వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ తెలిపారు. నష్టపోయిన పంట వివరాలను పై అధికారులకు పంపిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేటట్లు చూస్తామని రైతులకు తెలిపారు.

## ధర్మపురం దుబ్బ అంగన్వాడి సెంటర్లో పోషణ పక్షం



మాడ్గులపల్లి/నల్గొండ/ఏప్రిల్ 20:(తెలంగాణ పత్రిక):-

పోషణ పక్వాడలో భాగంగా ధర్మాపురం ధర్మాపురం దుబ్బ అంగన్వాడి సెంటర్ నందు గ్రాడ్యుయేషన్ డే గ్రాండ్ గా చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా సిడిపిఓ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లల నైపుణ్యాలు అభివృద్ధిలో శారీరక అభివృద్ధి మానసిక అభివృద్ధి భాషాభివృద్ధి మేధో అభివృద్ధి సాంఘిక అభివృద్ధి అంగన్వాడీలోనే ఆటపాటలతో సాధించిన సాధించగలుగుతారు అని పిల్లలకు ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడం జరిగింది. సర్పంచ్ దశరథ మాట్లాడుతూ తల్లులు ఆరు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడికి తప్పనిసరిగా పంపించాలి అని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ లక్ష్మి కార్యదర్శి హరికృష్ణ, గర్భిణీ బాలింతలు తల్లులు పిల్లలు ఆశా వర్కర్ అంగన్వాడి టీచర్ మంగమ్మ, పద్మ, సంధ్య, సుజాత, శోభ, సోనీ, ధనమ్మ, పార్టిసిపేట్ చేయడం జరిగింది.

## విద్యార్థుల భోజన మెనూను తప్పనిసరిగా పాటించాలి ఎంపీడీవో వెంకటేశ్వరరావు

తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, ఏప్రిల్ 20.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక మండలం ,ఐలాపురం గ్రామం వద్ద ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలను ఎంపీడీవో వెంకటేశ్వరరావు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజన మెనూను పరిశీలించి, ఆహార నాణ్యత, పరిశుభ్రతపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు పోషకాహారం అందించేలా ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పకుండా పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. వంటశాల, నిల్వ గదులను పరిశీలించి శుభ్రత పాటించాలని ఆదేశించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు, హాజరు శాతం, వసతి సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపట్నం సర్పంచ్ స్వప్న, ఆఫీస్ సిబ్బంది బాలకృష్ణ, పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

## వివాహితపై ఉపసర్పంచ్ వేధింపులు న్యాయం కోసం వాటర్ ట్యాంక్ ఎక్కిన భర్త

భిక్కనూరు ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండలంలోని కంచర్ల గ్రామంలో సోమవారం కలకలం రేగింది.గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ ఆస రమేష్,అదే గ్రామానికి చెందిన ఒక వివాహితను వివాహేతర సంబంధం పెట్టుకోవాలని వేధింపులకు గురిచేయడంతో, మనస్తాపానికి గురైన ఆమె భర్త ఆస రాకేష్ న్యాయం కోసం గ్రామ శివారులోని వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యాయత్నం చేశాడు. వివరాలకు వెళితే కంచర్ల గ్రామానికి చెందిన ఆస మమతకు,రాకేష్‌తో ఆరేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు.అయితే, గత కొంతకాలంగా అదే గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ ఆస రమేష్ మమతపై కన్నేశాడు. ఆమె భర్త ఇంట్లో లేని సమయంలో అసభ్యంగా మాట్లాడుతూ,తనతో సంబంధం పెట్టుకుంటే బంగారు నగలు చేయిస్తానని ఆశ చూపాడు. అందుకు ఆమె నిరాకరించడంతో, దారిలో బైక్ అడ్డం పెట్టి ఆపడం,అసభ్య పదజాలంతో దూషించడం వంటి చర్యలకు పాల్పడేవాడు.ఈ నెల 10వ తేదీన మమత ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో లోపలికి ప్రవేశించిన రమేష్, ఆమెతో అనుచితంగా ప్రవర్తించి, ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. బాధితురాలు ఈ విషయాన్ని తన భర్తకు వివరించగా, ఆయన రమేష్‌ను నిలదీశాడు. దీంతో రమేష్ బాధితురాలి భర్తపై కూడా దాడికి దిగి, అసభ్యంగా దూషించాడు. గ్రామ పెద్దలకు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో, ఆవేదన చెందిన రాకేష్ సోమవారం ఉదయం వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన చేపట్టాడు. తనకు న్యాయం చేయాలని,లేదంటే కిందకు దూకి ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించాడు.ఈ విషయాన్ని వాట్సాప్ గ్రూపుల్లో పోస్ట్ చేయడంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న భిక్కనూరు పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు.ఏఎస్ఐ వెంకటరావు ఫోన్ ద్వారా రాకేష్‌తో మాట్లాడి, ఉపసర్పంచ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆయన కిందకు దిగి వచ్చాడు.అనంతరం బాధితురాలు మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు ఆస రమేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.



## 108 అంబులెన్స్ జి.వి.కె క్వాలిటీ అధికారులు తనిఖీ

భిక్కనూరు ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్కనూరు మండలంలో 108 అంబులెన్సుపై తనిఖీ మండల కేంద్రంలో ఉన్న 108 అంబులెన్సును జి.వి.కె క్వాలిటీ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలను క్వాలిటీ అధికారి ఫయాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తనిఖీలలో భాగంగా అంబులెన్సులో ఉన్న వైద్య పరికరాలు, రికార్డులు, అలాగే ఆక్సిజన్ సిలిండర్లను అధికారులు సవివరంగా పరిశీలించారు.అంబులెన్సు సేవలు సక్రమంగా నిర్వహించబడుతున్నాయా అనే దానిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా ఈఎంఈ తిరుపతి,సిబ్బంది రాజయ్య, యాదగిరి పాల్గొన్నారు. అధికారులు సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చి, సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని సూచించారు.

## సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

కామారెడ్డి ,ఏప్రిల్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కామారెడ్డి జిల్లా దోమకొండ మండలసీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్రమైన స్వామిఅన్నారు. సోమవారం ముత్యంపేట్ దోమకొండ గ్రామాలలో పలువురు ఇందిరమ్మ గృహప్రవేశాలు చేశారు ఈ సందర్భంగా చీర సారెలు లబ్ధిదారులకు సర్పంచ్ ఆశ బోయిన అక్షర శ్రీనివాస్ అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆశబోయిన అ శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్రబోయిన స్వామి నాయకులు బాల్ రెడ్డి భాస్కర్ రెడ్డి లక్ష్మీపతి ఎండి షమ్మీ అబ్రబోయిన రాజు డాక్టర్ రాజు రవి శ్రీనివాస్ గంగమని ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## ఓటమి గెలుపుకు నాంది

-జిల్లా కాంగ్రెస్ నాయకులు అబ్రబోయిన స్వామి

కామారెడ్డి, ఏప్రిల్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాదోమకొండ మండల స్థాయిలో మూడు రోజులుగా జరిగిన క్రికెట్ టోర్నీలో విజేతలుగా నిలిచిన వారికి స్పాన్సర్ చేసి బహుమతులు సోమవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. విన్నర్ గా దోమకొండకు చెందిన ఛాంపియన్ టీం దోమకొండకు చెందిన వారియర్ టీం రన్నర్ గా విజయం సాధించాయి ఈ టోర్నీలో మొత్తం పది టీంలు పాల్గొనగా నిర్వాహకులు మహేష్ సుమంత్ వంశీ టీమ్లకు కావలసిన ప్రోత్సాహకాలు అందించారు ఈ కార్యక్రమంలో ముత్యంపేట్ సర్పంచ్ ఆశ బోయిన అక్షర శ్రీనివాస్ మాజీ మార్కెట్ చైర్మన్ కుంచాల శేఖర్ అబ్రబోయిన రాజు అంకత్ నర్సింలు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేసిన మండల విద్యాధికారి



భిక్కనూరు ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రంలోని సిద్ధిరామేశ్వర నగర్ గ్రామ సమీపంలో గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను మండల విద్యాధికారి రాజగంగారెడ్డి 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా సందర్శించారు, ఈసందర్భంగా పాఠశాల వంటగది,వంటసరుకులు, మలమూత్రశాలల నిర్వహణ తదితర అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు, అనంతరం పాఠశాలలో నిర్వహణ సక్రమంగా ఉందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు, విద్యార్థులకు అందిస్తున్న భోజన సౌకర్యాలు పరిశుభ్రత పరిమాణాలు సరైన విధంగా ఉన్నాయని అభినందించారు, ఈ క్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ తో పాటు అధ్యాపకులు కిషన్, సి.ఆర్.పి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాలను సందర్శించిన అధికారులు

కామారెడ్డి ,ఏప్రిల్ 20, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



99 రోజుల కార్యచరణ ప్రణాళిక ప్రకారం సంక్షేమ హాస్టల్లో పర్యవేక్షణలో భాగంగా కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలో ప్రత్యేక అధికారిని జ్యోతి ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో కేజీబీవీ బాలికల వసతిగృహ మును సోమవారం సందర్శించి అక్కడ ప్రభుత్వం ఏదైతే మౌలిక వసతులు కల్పిస్తుందో వాటి ని సక్రమంగా విద్యార్థినిలకు అందుతున్నాయా లేదా అనే విషయంలో పరిశీలించడం జరిగింది మెనూ ప్రకారం భోజనం అందించాలని పరిశుభ్రత పాటించాలని సంబంధిత ప్రిన్సిపాల్ కి ఆదేశించడం జరిగింది 2002 26 అకాడమీ ప్రియ సంవత్సరం లో ఇంటర్మీడియట్ విద్యా తులు 98% ఉత్తీర్ణులైన అని చెప్పేసి సంబంధిత ప్రిన్సిపాల్ తెలపడం జరిగింది వారికి అభినందనలు తెలపడం జరిగింది అట్లాగే దోమకొండ మండలంలోని బీసీ సంక్షేమ వసతిగృహము బాలురు సందర్శించడం జరిగింది ఇందులో భాగంగా పిల్లలు అందరూ వేసవి సెలవులు ఉన్నందున ఇంటికి వెళ్లినారని సంబంధిత వాడను గారు తెలిపినారు అక్కడ ఉన్న మౌలిక వసతులను పరిశీలించి బిల్డింగ్ భవనం యొక్క స్లాపు శిథిలావస్థలో ఉన్నదని వంటశాల గది రేకులు సక్రమంగా లేవని మరుగుదొడ్లు మరమ్మతులు చేయుటకు గానుజిల్లా కలెక్టర్ కి ఇట్టి ప్రతిపాదనలు పంపడం జరిగింది కార్యక్రమంలో సంబంధిత ప్రిన్సిపాల్ మంగమ్మ మరియు స్వామి హాజరైనారు.

## అక్రమార్కుల చేతికే మళ్ళీ కొనుగోలు కేంద్రాలు

మంగపేట,ఏప్రిల్,20(తెలంగాణ పత్రిక)



మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. గత వర్షాకాలం సీజన్లో నర్సాపూర్ గ్రామంలోని మ్యాక్స్ సెంటర్ నిర్వాహకులు భారీ అవకతవకలకు పాల్పడ్డారని, ప్రభుత్వ నిధులను తమ అనుయాయుల ఖాతాల్లోకి మళ్లించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశంపై నెలరోజుల పాటు మండలమంతా చర్చ జరిగినట్లు, కొన్ని నిఘా వర్గాలు కూడా రహస్యంగా ఎంక్వయిరీ జరిపినట్లు సమాచారం. ఇంత జరిగినప్పటికీ, ప్రస్తుత సీజన్లో కూడా తిరిగి పాత నిర్వాహకులకే కేంద్రాలను కట్టబెట్టడంపై విమర్శలు వస్తున్నాయి. అధికార పార్టీ అండదండలతోనే అక్రమార్కులకు మళ్ళీ బాధ్యతలు అప్పగించారని, సంబంధిత అధికారులు నిద్రమత్తులో ఉన్నట్లు ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారని జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడలు నరేష్ ఆరోపించారు. అక్రమాలకు పాల్పడిన వారిని పక్కన పెట్టి, తక్షణమే కొనుగోళ్లు నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కేంద్రాల నిర్వహణను అర్హులైన నిరుద్యోగులకు అప్పగించడం ద్వారా అక్రమాలను అరికట్టవచ్చని, రైతులకు న్యాయం జరుగుతుందని ఆయన అధికారులను కోరారు.

# విస్తృత సదుపాయాలతో ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలి





**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20, తెలంగాణ పత్రిక

విస్తృత సదుపాయాలతో ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం తంగళ్ళపల్లి తహసీల్దార్ కార్యాలయానికి కేటాయించిన నూతన భవనాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాత భవనంలో కొనసాగుతున్న కార్యాలయాన్ని విశాలమైన, ఆధునిక సదుపాయాలతో కూడిన నూతన భవనంలోకి మార్చడం వల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అనుకూల వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ కార్యాలయాలను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు అందించే ప్రతి సేవలో పారదర్శకత ఉండాలని, ఫైళ్లను ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సమయపాలనతో సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విస్తృత స్థలంతో, సౌకర్యవంతమైన వాతావరణంతో ఈ నూతన కార్యాలయం ద్వారా ప్రజలు సులభంగా తమ పనులను పూర్తి చేసుకునే అవకాశం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. కార్యాలయ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రజలకు సకాలంలో సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని పెంపొందించే విధంగా ప్రతి అధికారి పని చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నర్సింగం, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య స్నేహితుడి గృహప్రవేశంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్

కామారెడ్డి , ఏప్రిల్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



మెదక్ జిల్లా కేంద్రంలో జరిగిన నూతన గృహప్రవేశ వేడుకలో కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పాల్గొన్నారు. ఆయన బాల్య స్నేహితుడు అరుణ్ కుమార్ నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది.దఈ సందర్భంగా మల్లికార్జున్ తమ బాల్య స్నేహితులతో కలిసి పాల్గొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకలో కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొని అరుణ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నూతన బట్టలు అందజేత

కామారెడ్డి ,ఏప్రిల్ 20, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలో సోమవారం ఇరువురు ఇందిరమ్మ పథకం కింద నిర్మించిన నూతన గృహంలో లబ్ధిదారులు పెద్ది రేవంతి -చందు, పిన్నమ్ మాధవి -రాజు దంపతులకు గృహప్రవేశం శుభకార్యాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఐరేని నరసయ్య, మాజీ జడ్పిటిసి సభ్యులు తీగల తిరుమల గౌడ్ హాజరై దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు బట్టలను అందజేసి ఆశీర్వదించారు. ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సహకారంతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించి, పేదలకు గూడు సౌకర్యం కల్పించామని నాయకులు తెలిపారు. గ్రామంలో ఈ గృహప్రవేశం కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ నల్లపు అంజలి, మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్, పెద్ది రేవతి చందు, కుమ్మరి రాజు, షమ్మీ, నయీం,రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇవ్వాలి





**-దళిత హక్కులకై వీరోచిత పోరాటాలకు సంసిద్ధం కావాలి**

**-జిల్లా కార్యదర్శి గాలి చంద్ర**

కడప ఏప్రిల్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇవ్వాలని, వారికి సంక్షేమ పథకాలు పునరుద్ధరించాలని, వారి హక్కులకై దళిత హక్కుల పోరాట సమితి వీరోచిత పోరాటాలకు సంసిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు.డి హెచ్ పి ఎస్ , జిల్లా మహాసభలు బద్వేలు లో జరుగుతున్న సందర్భంగా, రెండవ రోజు ప్రతినిధుల సభలో ఆయన ముఖ్య అతి థిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయం! కుల వివక్షత నిర్మూలన మానవీయ హక్కుల సాధన!!లక్ష్యాలతో దళిత హక్కుల పోరాట సమితి ( డి హెచ్ పి ఎస్ ) 2006 అక్టోబర్ 22న విశాఖపట్నంలో ఆవిర్భవించిందని,సమాజంలో దళితులపై జరుగుతున్న కులవివక్ష అంటరానితనం దాడులపై ఆనాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు.మన భారత రాజ్యాంగాన్ని నేడు దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు భారత రాజ్యాంగ స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కుట్ర చేస్తుంది.అందుకోసం దళితులకు రక్షణగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలను మార్పు చేస్తూ వాటిని నిర్వీర్యం చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే 28 రకాల పథకాలను తిరిగి అమలు చేస్తానని మాట ఇచ్చి అధికారం వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా వాటి ప్రస్తావనే చేయడంలేదు. దేశంలో రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడుల పైన ,వారికి జరిగే అన్యాయాల పైన, వారి సంక్షేమ పథకాల కొరకై, వారి హక్కుల సాధనకై దళిత హక్కుల పోరాట సమితి ముందు బాగానే ఉండి వివిధ ప్రజా సంఘాలను కలుపుకొని, పోరాటాలకు సన్నద్ధం కావాలని, ఆయన తెలిపారు సమావేశం అనంతరం దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఎంపిక చేయడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు నాగ దాసరి ఇమ్మానుయేలు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పడిగే వెంకటరమణ,ఉపాధ్యక్షులుగా ఇరుపోతు శ్రీనివాస వర్మ, ప్రధాన కార్యదర్శిగా కానగాల మునయ్య, సహాయ కార్యదర్శిగా, నాగేశ్వరరావు, కోశాధికారిగా కృప లతో పాటు జిల్లా కౌన్సిల్ 39 మందితో ఎంపిక, దళిత హక్కుల పోరాట సమితి ( డి హెచ్ పి ఎస్ ) 4వ జిల్లా మహాసభలు, రెండవ రోజు ప్రతినిధుల సభలో ఈ క్రింది తీర్మానాలు చేసి ఆమోదింప చేయడం జరిగింది, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లను అమలు చేయాలి నీరుగారుస్తున్న ఎస్సీ, ఎస్టీ కేసులను కఠినంగా, చట్టపరంగా అమలు చేయాలి. తొలగించిన ఎస్సీ, ఎస్టీ సెల్ డి.ఎస్.పి.లను తిరిగి నియమించాలి. దారిమళ్లిస్తున్న ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు తిరిగి ఎస్సీ లకు అందే విధంగా చర్యలు తీసుకోవాలి. 2019 నుంచి నిలిపివేసిన 28 రకాల దళిత పథకాలను తిరిగి యధావిధిగా కొనసాగించాలి. దళితులకు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు వెంటనే మంజూరు చేయాలి. కోనేరు రంగారావు కమిటి సిఫారసుల ప్రకారం ప్రతి దళిత కుటుంబానికి 3 ఎకరాల వ్యవసాయ భూమిని అసైన్మెంట్ కమిటీ ద్వారా పంపిణీ చేయాలి. దళితులు నివసించడానికి పల్లెల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలి. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వ్యాపారవేత్తలకు ఇవ్వవలసిన బకాయిలను వెంటనే ఇవ్వాలి.డప్పు, చర్మ కళాకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, అర్హులైన వారికి పించన్లు ఇవ్వాలి. దళిత క్రైస్తవులకు ఎస్సీ చట్టాలు కొనసాగించాలి. ఈ కార్యక్రమానికి హాజరైన వారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, బద్వేలు ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, పట్టణ కార్యదర్శి బాలు, సహాయ కార్యదర్శి నాగరాజు డి హెచ్ పి ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ పట్టణంలో 7వ రోజు ఉచిత పెరుగన్నం పంపిణీ




మిర్యాలగూడ ప్రతినిధి//ఏప్రిల్ 20:(తెలంగాణ పత్రిక):-

బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ప్రతిరోజు మధ్యాహ్నం 3వేల మందికి పంపిణీ చేసే ఉచిత పెరుగన్నం పంపిణీ కార్యక్రమం 7వ రోజు ప్రారంభించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వారి తనయులు యువ నాయకులు బత్తుల సాయి ప్రసన్న పెరుగన్నం పంపిణీ చేసారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణానికి విచ్చేసే ప్రజలకు, రైతులకు, ఉపసమనం కోసం రోజు దాదాపు 3వేల మందికి పంపిణీ చేయడం జరుగుతుంది అని అన్నారు..ఈ కార్యక్రమం జూన్ 2వ తేదీ వరకు కొనసాగుతుంది అని అన్నారు. ఏరియా ఆసుపత్రి మరియు మున్సిపల్ కాంప్లెక్స్ నందు పంపిణీ జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బంటు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు దేశిడి శేఖర్ రెడ్డి, తలకొప్పుల సైదులు, గడ్డం పురుషోత్తం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## క్వాడ్రి వాలెంట్ హెచ్.పి.వి టీకా ప్రారంభం

**-హెచ్.పి.వి 100 టీకాలు అందుబాటులో ఉన్నవి కావున అర్హత ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు**



భిక్కనూరు ఏప్రిల్ 20 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు హెచ్.పి.వి వ్యాక్సిన్14 సం,15 సంవత్సరాలు పూర్తికాని బాలికలకు భారత ప్రభుత్వం అందిస్తున్న క్వాడ్రివాలెంట్ హెచ్.పి.వి టీకాను ఉచితంగా సింగల్ డోర్స్ రూపంలో అందిస్తున్నారు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవీందర్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది,ఈక్రమంలో భిక్కనూరు గ్రామ సర్పంచ్ బల్యాల రేఖా సుదర్శన్ చేతుల మీదుగా ప్రారంభించారు, ఈసందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ యేమీమా మాట్లాడుతు మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హత కలిగిన బాలికలు ఈటీకాను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు, గర్భాశయ క్యాన్సర్ ను ముందుగానే నివారించేందుకు ఈటీకా ఎంతో ప్రభావంతమని తెలిపారు,తల్లిదండ్రులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు, సోమవారం హెచ్.పి.వి టీకాలు భిక్కనూర్ నుండి17, కాచాపూర్ నుండి 06, రామేశ్వర్ పల్లి నుండి 03, బస్వాపూర్ నుండి 07, ఇస్సన్నపల్లి నుండి 01, సోమవారం నిర్వహించిన టీకాలు మొత్తం 46 వేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధుంపల మోహన్ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి,వైస్ చైర్మన్ అందే దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తులసి మహిపాల్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు,మండల ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ,సిబ్బంది సతీష్, ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులపై తక్షణం చర్యలు తీసుకోవాలి

**-జిల్లా అదన కలెక్టర్ విక్టర్**



కామారెడ్డి , ఏప్రిల్20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కామారెడ్డిజిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ సోమవారం కలెక్టటేట్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో అర్జీదారుల నుండి 141 దరఖాస్తులు స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించిన ఆయన, సంబంధిత శాఖాధికారులతో వాటిని పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## వీణవంకలో 16 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత..


-వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి.



వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 20( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రం గుండా, గుట్టు చప్పుడు కాకుండా సిరోంచ కు పిడియస్ బియ్యాన్ని అశోక్ లేలాండ్ వాహనంలో తరలిస్తున్న ఇల్లందకుంట మండలం, మల్యాల గ్రామానికి చెందిన తిరుపతి సురేష్ అనే వ్యక్తిని పట్టుకుని, వాహనంలో తరలిస్తున్న 16 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనపరచుకోవడం జరిగిందని, సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని, సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగిందని వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

## టిడిపి జాతీయ నాయకులకు సన్మానం



ఖమ్మం ఏప్రిల్ 20 తెలంగాణ పత్రిక

ఖమ్మం నగరం: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై ఇటీవల తెలుగుదేశం పార్టీ జాతీయ కమిటీలో స్థానం పొందిన పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు కి జాతీయ అధికార ప్రతి నిధులుగా నయమితులైన నన్నూరి నర్సిరెడ్డి తిరునగరి జ్యోష్ణ ని శాలువాతో సత్కరించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, మండూరి సాంబశివరావు తెలుగుదేశం పార్టీ నాయకులు గుత్త సీతయ్య, వడ్డెశీ విజయ్, మహిళా నాయకురాలు చలసాని ఝాన్సీ, రాణి, వాసిరెడ్డి స్వాతి, చెరుకూరి చలపతిరావు,బానోత్ చిట్టిబాబు నాయుడు, రామకోటి తదితరులు సన్మానించారు.

## పార్టీ బలోపేతం పై నేతల చర్చ



ఒంగోలు ఏప్రిల్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఒంగోలు జిల్లా పార్టీ కార్యాలయంలో వైఎస్సార్సీపీ జోన్-4 పబ్లిసిటీ వింగ్ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రి, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల విస్తృత ప్రచారం, సోషల్ మీడియా వినియోగం, గ్రామ స్థాయిలో కార్యకర్తల చురుకుదనం పెంపుపై నాయకులు చర్చించారు. రానున్న రాజకీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి స్థాయిలో కేడర్ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు సక్రమంగా చేరేలా పబ్లిసిటీ వింగ్ కీలక పాత్ర పోషించాలని, పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మరింత శ్రద్ధ పెట్టాలని నాయకులు పిలుపునిచ్చారు. సమావేశంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు పట్టుచీరలు పంపిణీ

బాపట్ల ఏప్రిల్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవాన్ని బాపట్ల పరిధిలోని కొండుబొట్లపాలెం సమీపంలోని ఎస్టీ కాలనీలో టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. బాపట్ల పార్లమెంట్ సభ్యుడు తెన్నేటి కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో, బోగిరి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ ప్రచార కార్యదర్శి దేవతోటి సుందరయ్య హాజరై కేక్ కట్ చేసి పేద ప్రజలతో కలిసి సంబరాలు జరిపారు. అనంతరం ఎస్టీ కాలనీలోని ప్రజలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలందరికీ అందుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి మాజీ ఎస్సీ సెల్ ప్రచార కార్యదర్శి సాదు నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు బత్తుల దయారావ్, తోట అరవింద్ తదితరులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వంకార్పొరేషన్లకు నిధులు కేటాయించి నిరుద్యోగ యువతీ యువకులకు రుణాలు మంజూరు చేయాలి

కడప ఏప్రిల్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించి నిరుద్యోగ యువతీ యువకులకు రుణాలు మంజూరు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కె మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ లతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో నిరుద్యోగులకు కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేస్తామని చెప్పారని కార్పొరేషన్ లకు నిధులు కేటాయిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న కార్పొరేషన్ లకు నిధులు కేటాయించలేదని నిరుద్యోగ యువతీ యువకులకు రుణాలు మంజూరు చేయలేదన్నారు కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు అయితే సబ్సిడీ వస్తుందని దాని ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు వ్యాపారం ఉపాధి చేసుకుంటారని అన్నారు గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీలకు కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా యువతకు రుణాలు మంజూరు చేయలేదని తద్వారా ఎంతోమంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కోల్పోయారన్నారు ఇప్పుడు ఈ ప్రభుత్వం కూడా మూడు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా యువతకు రుణాలు ఇవ్వకుండా జాప్యం చేస్తుంది అన్నారు ప్రభుత్వం ఒకసారి నోటిఫికేషన్ ఇచ్చి బ్యాంకుల ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించి మధ్యలో ఆపేశారు అన్నారు ఒకవైపు ఉద్యోగాలు లేక ఉప్పద అవకాశాలు లేక తీవ్ర నిరాశ విస్తృత ఉన్న యువత కనీసం బ్యాంకుల ద్వారా అయినా రుణాలు మంజూరు అవుతాయి అనుకుంటే బ్యాంకులు కూడా వ్యక్తిగత రుణాలు ఇవ్వకుండా చేస్తున్నాయి అన్నారు కావున ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించి యువతి యువకులకు రుణాల మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని వారు హెచ్చరించారు.

# ఏప్రిల్ 26 తేదీనలిచలో తిరుపతి" గోడపత్రాలు ఆవిష్కరణ ఏఐటీయూసీ

-ఏఐటీయూసీ 18 వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేద్దాం

కడప ఏప్రిల్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఏప్రిల్ 26 నుంచి 28 వరకు తిరుపతిలో జరిగే ఏఐటియుసి 18 రాష్ట్ర మహాసభలును జయప్రదం చేయాలని ఏఐటీయూసీ బద్వేల్ ఏరియా ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్, అధ్యక్షులు సఫా కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల ఏఐటియుసి మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్టిసి బస్టాండ్ ఆవరణ లో పోస్టల్ లో ఆవిష్కరణ చేసి, అనంతరం వారు మాట్లాడుతూ . 1921 అక్టోబర్ 31న స్వాతంత్ర్య పోరాటం కార్మికులు హక్కుల నినాదంతో స్థాపించన ఏఐటియుసీ నేడు 106 సం భారతదేశంలోని ఏకైక తొలి ప్రధాన కేంద్ర కార్మిక సంఘంగా ఉందని అన్నారు. కార్మికుల హక్కులు, వేతనాలు, పని గంటలు, పని పరిస్థితుల మెరుగుదల, సామాజిక న్యాయం పెట్టుబడిదారీ దోపిడీకీ వ్యతిరేకంగా పోరాడుతుందని అన్నారు.కార్మిక హక్కుల రక్షణ, కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రతా పథకాల కోసం మరియు ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త ఆందోళనలు, సమ్మెలు నిర్వహిస్తుందని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికవర్గం అశేష త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు కాలరాస్తూ 44 కార్మిక చట్టాలు రద్దు చేసి వాటిస్థానంలో 4 లేబర్ కోడ్లుగా మార్చి వేసిందని అన్నారు. కార్మికవర్గాన్ని యజమానులకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్మిక హక్కులు యాజమాన్యాలుగానీ ప్రభుత్వాలుగానీ తమ దయాదాక్షిణ్యాలతో చేయి విదిలించిన సందర్భాలు లేవు. ప్రజలు అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, చట్టాలు పోరాడి సాధించుకున్నవే తప్ప బుర్జువా పాలకులు ఇష్టంతో ప్రసాదించినవి కాదని అన్నారు. అసంఘటిత రంగ ఆటో హమాలీ వీది విక్రయ దారులకు సమగ్ర సంక్షేమ చట్టాలు అమలు చేయాలని విజ్ఞప్తి ఆశ అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, తదితర రంగాల స్కీం వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని,, వివిధ ప్రభుత్వ రంగాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులకు స్కీం వర్కర్లకు కనీస వేతనం 26 వేలు రూపాయలుగా నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేశవ, ఆర్గనైజేషన్ సెక్రటరీ పిడుగు పిరయ్య, కోశాధికారి జివిఎల్ నరసింహ, ఆటో యూనియన్ నాయకులు అన్వర్, కాసిం, నరసింహులు, సుబ్బు,, ఎలక్ట్రికల్ యూనియన్ నాయకులు చాంద్ బాషా, నాయబ్, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా పలుచోట్ల పలు కార్యక్రమాలు

పల్నాడు ఏప్రిల్ 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



సత్తెనపల్లి నియోజకవర్గం లో ఘనంగాతెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు పాల్గొన్నతెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు శాసనసభ్యులు కన్నా లక్ష్మి నారాయణ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంపూర్ణ ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించిన శ్రీ కన్నా లక్ష్మి నారాయణ. ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా అన్నా క్యాంటీన్ కు 20వేల రూపాయలు విరాళం ఇచ్చిన నల్లగొర్ల నరసింహారావు. సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు, నందిగామ క్రాస్ రోడ్ వద్ద తొండపి గ్రామం, అన్నా కాంటీన్ సెంటర్ పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు సంక్షోభాల నుంచీ ప్రజాసంక్షేమానికి కృషి చేసే దార్శనికుడు..ప్రజల బంగారు భవిష్యత్తుకి బాటలు వేసే మార్గదర్శకుడు.. మన ప్రియతమ నేత, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు కి హృదయపూర్వక జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ . అనంతరంనందిగామ క్రాస్ రోడ్ వద్ద మహిళలకు చీరల పంపిణి సత్తెనపల్లి పట్టణ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పేదవాడి కడుపు నింపుతున్న అన్న క్యాంటీన్లు. మానవ సేవే మాధవ సేవ అంటారు. దీన్ని తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం తూచా తప్పకుండా పాటిస్తోంది.పేదలకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు... పేదల కడుపు నింపేందుకు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసింది. కేవలం రూ.5 కే పేదవాడి ఆకలి తీర్చేలా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తే.. గత పాలకులు వాటిని మూసేసి పేదవాడి కడుపు కొట్టారు. 2024లో అధికారంలోకి వస్తూనే ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదలు, కార్మికుల ఆకలి తీర్చాలన్న లక్ష్యంతో తిరిగి అన్న క్యాంటీన్లను ప్రారంభించాం. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 269 క్యాంటీన్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. మరో 5 త్వరలోనే ప్రారంభం అవుతాయి. ఉదయం అల్పాహారానికి రూ. 17, మధ్యాహ్నం రాత్రి భోజనాలు పెట్టేందుకు రూ.29 చొప్పున ఖర్చు అవుతోంది. మూడు పూటలా ఒక్కో భోజనానికి అవుతున్న ఖర్చు రూ. 75. ఇందులో రూ. 15 పోనూ మిగిలిన రూ. 60 ని ప్రభుత్వం భరిస్తోంది. ప్రతీ రోజూ ఒక్కో అన్న క్యాంటీన్ కు సగటున 1000 మంది మూడు పూటలా భోజనాలు చేస్తున్నారు. దీనికి ఒక్కో క్యాంటీన్ కు రూ. 26,250 వ్యయం అవుతోంది. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 269 అన్న క్యాంటీన్లలో రోజుకు 2.72 లక్షల మంది భోజనాలు, అల్పాహారం తీసుకుంటున్నారు. దీని కోసం రోజుకు సుమారు రూ. 70 లక్షల వ్యయం అవుతోంది. ఇప్పటి వరకూ అన్నక్యాంటీన్ల పేదలకు భోజనాలు అందించేందుకు ప్రజా ప్రభుత్వం చేసిన ఖర్చు రూ. 243 కోట్లు. గడచిన 21 నెలల్లో అన్న క్యాంటీన్లలో 8.80 కోట్ల భోజనాలు పేదలకు, కార్మికులకు అందాయి. అక్షయపాత్ర ఫౌండేషన్ సహకారంతో రుచికరమైన, పూర్తి నాణ్యమైన భోజనం అన్న క్యాంటీన్ల ద్వారా అందుతోంది. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టటం మన భారతీయ సంస్కృతి సంప్రదాయంలో భాగం. ప్రజా ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ప్రజలూ సహకారం అందించాలి. ఈ విశిష్టమైన కార్యక్రమానికి దాతల సహకారాన్ని కూడా ప్రభుత్వం ఆశిస్తోంది. అన్న క్యాంటీన్ల నిర్వహణకు ప్రభుత్వం పెట్టే ఖర్చుతో పాటు.. అన్న క్యాంటీన్ ఛారిటుబల్ ట్రస్టు ద్వారా విరాళాలను స్వీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా అందించే విరాళాలను అన్నార్తులకు ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. అన్న క్యాంటీన్ల ద్వారా పేదలు, రోజువారీ కూలీలు, ఆటోడ్రైవర్లు, ఇతర వర్గాల ప్రజలకు రూ.15 కే మూడు పూటలా కడుపునిండా ఆహారం అందుతోంది. ఇలాంటి ఉదాత్తమైన కార్యక్రమానికి విరాళం అందించేందుకు ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి ముందుకు వచ్చారు. అన్న క్యాంటీన్ ఛారిటబుల్ ట్రస్టుకు రూ. 76 లక్షలు విరాళం అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రోజును పురస్కరించుకుని మూడు పూటలా అన్నార్తులకు భోజనం అందించే మహోన్నత కార్యక్రమానికి ఈ విరాళం ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, సంస్థలు, ఎన్ఆర్ఐలు ఈ విశిష్ట కార్యక్రమానికి సహకరించాలి. ఒక్క రోజుకు.. ఒక్క పూటకు.. ఒక్క క్యాంటీనుకు... రోజుకు ఎంత ఖర్చు అయితే అంత.... ఎవరికి తోచిన రీతిలో వారు విరాళాలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రభుత్వం పెడుతున్న ఖర్చుకు దాతల విరాళాలు తోడైతే.. అన్న క్యాంటీన్ల నిర్వహణ మరింత చక్కగా సాగుతుంది. తిరుమల తరహాలో కార్పస్ ఫండ్ ఏర్పాటు అయితే నిరంతరం కొనసాగుతుంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే సొంతంగా విరాళాలు సేకరించి పేదలకు ఆహారాన్ని అందించిన చరిత్ర టీడీపీ నేతలకు ఉంది. ఆ స్ఫూర్తిని కొనసాగించడంతో పాటు... మరింత మందితో విరాళాలు ఇప్పించేలా ప్రమోట్ చేయాల్సి ఉంది. అందరి కడుపునింపుదాం....అన్నపూర్ణ రాష్ట్రం ఉన్న పేరును సార్థకం చేద్దాం. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజినెస్

## 84 రోజుల వ్యాలిడిటీ ప్రీపెయిడ్ ప్లాన్ ధరను పెంచిన ఎయిర్‌టెల్




ఏప్రిల్ 20, తెలంగాణ పత్రిక

ప్రీపెయిడ్ వినియోగదారులకు ఎయిర్‌టెల్ షాకిచ్చింది. రూ.859కి 84 రోజుల వ్యాలిడిటీ కలిగిన పాపులర్ ప్రీపెయిడ్ ప్లాన్ ధరను పెంచింది. ఈ ప్లాన్ ధరను రూ.899కి సవరించింది. ఈ పెంపుకు సంబంధించి వినియోగదారులకు ముందస్తు సమాచారం రాలేదు. దీనితో క్రమం తప్పకుండా ఈ ప్లాన్‌లో రీఛార్జ్ చేసుకునే వారికి ఇప్పుడు రూ.40 అదనపు భారం పడుతుంది. ధరను పెంచినప్పటికీ, ఎలాంటి అదనపు ప్రయోజనాలు జతచేయలేదు. రూ.899తో 84 రోజుల వ్యాలిడిటీ కోసం రీఛార్జ్ చేస్తే రోజుకు 1.5 జీబీ హైస్పీడ్ డేటా, అపరిమిత కాల్స్, 100 ఎస్సెమ్మెస్‌లు, ఎయిర్‌టెల్ ఫ్రీ హలోట్యూన్ ప్రయోజనాలు ఉంటాయి. ఇదిలా ఉండగా రోజుకు 1.5 జీబీ డేటాతో 77 రోజుల వ్యాలిడిటీ కలిగిన రూ.799 ప్లాన్‌ను ఎయిర్‌టెల్ తొలగించింది. యూజర్ నుంచి వచ్చే సగటు ఆదాయం పెంచడమే లక్ష్యంగా ఈ ధరలు పెంచింది.

## పశ్చిమాసియా టెన్షన్: లాభాలు ఆవిరి..

# ఫ్లాట్‌గా ముగిసిన మార్కెట్లు

ఏప్రిల్ 20, తెలంగాణ పత్రిక



దేశీయ స్టాక్ మార్కెట్లు నేడు స్వల్ప లాభాలతో ఫ్లాట్‌గా ముగిశాయి. రోజంతా సానుకూలంగా ట్రేడ్ అయినప్పటికీ, చివరి గంటలో అమ్మకాల ఒత్తిడితో సూచీలు లాభాలను చాలావరకు కోల్పోయాయి. పశ్చిమాసియాలో పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 27 పాయింట్ల స్వల్ప లాభంతో 78,520.30 వద్ద, నిఫ్టీ 11.30 పాయింట్లు పెరిగి 24,364.85 వద్ద స్థిరపడ్డాయి. పశ్చిమాసియాలో అమెరికా, ఇరాన్ మధ్య మళ్లీ ఉద్రిక్తతలు రాజుకోవడమే మార్కెట్ల బలహీన ట్రెండ్ కు ప్రధాన కారణం. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ఇరాన్‌కు చెందిన కార్గో నౌకను అమెరికా నౌకాదళం స్వాధీనం చేసుకోవడం, హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై ఇరాన్ కాల్పులు జరిపినట్లు వచ్చిన వార్తలు అంతర్జాతీయంగా ఆందోళన పెంచాయి. ఈ పరిణామాలతో అంతర్జాతీయ చమురు సరఫరాకు అంతరాయం కలగవచ్చనే భయాలు మార్కెట్లలో అనిశ్చితికి దారితీశాయి. దీంతో మార్కెట్లలో అస్థిరతకు సూచిక అయిన ఇండియా వీఐఎక్స్ ఏకంగా 10.5 శాతం పెరిగి 19.01 స్థాయికి చేరింది. రంగాల వారీగా చూస్తే, పీఎస్‌యూ బ్యాంకింగ్, మీడియా రంగాల షేర్లు రాణించగా, ఐటీ, రియల్టీ రంగాల్లో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్, హిందాల్కో, టాటా మోటార్స్ వంటి షేర్లు నష్టాలతో సూచీలపై ఒత్తిడి పెంచాయి. మార్కెట్ నిపుణుల ప్రకారం, నిఫ్టీకి 24,400 – 24,500 జోన్ కీలక నిరోధంగా ఉంది. ఈ స్థాయిని దాటితేనే 25,000 వైపు ర్యాలీ కొనసాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మరోవైపు, 24,200 తక్షణ మద్దతుగా పనిచేస్తుందని, ఆ తర్వాత 24,000 స్థాయి వద్ద బలమైన డిమాండ్ ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. దేశీయంగా పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పటికీ, అంతర్జాతీయ పరిణామాలు స్వల్పకాలికంగా మార్కెట్ గమనాన్ని నిర్దేశిస్తాయని వారు అభిప్రాయపడుతున్నారు.

## భీమ్ యాప్‌లో కొత్త ఫీచర్... ఇక పై సిబిల్ స్కోర్ కూడా చూసుకోవచ్చు

ఏప్రిల్ 20, తెలంగాణ పత్రిక




భారత్ సొంత యూపీఐ పేమెంట్స్ యాప్ అయిన భీమ్ , తన వినియోగదారులకు ఓ కీలకమైన సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇకపై రోజువారీ లావాదేవీలతో పాటు తమ క్రెడిట్ స్కోర్‌ను కూడా నేరుగా యాప్‌లోనే చూసుకునే అవకాశాన్ని కల్పించింది. ఇందుకోసం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ)కు చెందిన భీమ్ సర్వీసెస్ లిమిటెడ్, ప్రముఖ క్రెడిట్ బ్యూరో అయిన ట్రాన్స్‌యూనియన్ సిబిల్‌తో చేతులు కలిపింది. ఈ కొత్త ఫీచర్ ద్వారా యూజర్లు తమ సిబిల్ స్కోర్‌తో పాటు పూర్తి క్రెడిట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్‌ను కూడా భీమ్ యాప్‌లోనే పొందవచ్చు. అయితే, యూజర్ల భద్రత, గోప్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, వారి స్పష్టమైన అనుమతి తీసుకున్న తర్వాతే క్రెడిట్ సమాచారాన్ని అందిస్తారు. భీమ్ యాప్ వెర్షన్ 4.0.19, ఆపై వెర్షన్లు వాడుతున్న వారు ఈ సేవలను వినియోగించుకోవచ్చు. కేవలం నగదు బదిలీలకే పరిమితం కాకుండా ప్రజల్లో ఆర్థిక ఆరోగ్యంపై అవగాహన పెంచడమే ఈ ఫీచర్ ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా ట్రాన్స్‌యూనియన్ సిబిల్ ఎండీ, సీఈఓ భవేశ్ జైన్ మాట్లాడుతూ... "భారతీయులు క్రెడిట్ విషయంలో కేవలం లావాదేవీలకే పరిమితం కాకుండా ప్రణాళికాబద్ధంగా ఆలోచిస్తున్నారు. ఈ దశలో వినియోగదారుల్లో అవగాహన పెంచడానికి ఈ ఫీచర్ ఒక ముఖ్యమైన ముందడుగు" అని తెలిపారు. యాప్‌లో సరళత, యూజర్ నియంత్రణ అనే ప్రాథమిక సూత్రాలనే ఇప్పుడు క్రెడిట్ సేవలకు కూడా విస్తరిస్తున్నామని ఎన్‌పీసీఐ భీమ్ సర్వీసెస్ ఎండీ, సీఈఓ లలితా నటరాజ్ వివరించారు.ఇటీవలే (మార్చి నెలలో) భీమ్ యాప్‌లో బయోమెట్రిక్ అథెంటికేషన్ ఫీచర్‌ను ఎన్‌పీసీఐ ప్రవేశపెట్టింది. దీని ద్వారా రూ. 5,000 వరకు లావాదేవీలను వేలిముద్ర లేదా ఫేస్ రికగ్నిషన్‌తో పూర్తి చేసే సౌకర్యం కలిగింది.

## బీసీసీఐ కొత్త వ్యూహం.. ఒకేసారి రెండు భారత జట్లు..

# శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో రెండో జట్టు!

ఏప్రిల్ 20, తెలంగాణ పత్రిక




బీసీసీఐ టీ20 ఫార్మాట్‌లో సరికొత్త ప్రయోగానికి సిద్ధమవుతోంది. అంతర్జాతీయ షెడ్యూల్స్ బిజీగా మారుతున్న నేపథ్యంలో ఒకేసారి రెండు భారత జట్లను ఆడించేందుకు భారీ ప్రణాళిక రచిస్తోంది. ఐపీఎల్ ద్వారా వెలుగులోకి వస్తున్న యువ ప్రతిభను సద్వినియోగం చేసుకుంటూ, దాదాపు 30–35 మంది ఆటగాళ్లతో బలమైన పూల్‌ను ఏర్పాటు చేయడంపై దృష్టి సారించింది. ఈ ఏడాది చివర్లో ఏషియన్ గేమ్స్, వెస్టిండీస్ టీ20 సిరీస్ ఒకే సమయంలో జరగనుండటంతో ఈ ఆలోచనకు బీసీసీఐ పదునుపెట్టింది. ఈ ప్రణాళిక గురించి బీసీసీఐకి చెందిన ఓ ఉన్నతాధికారి జాతీయ మీడియాతో మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. "ఏషియన్ గేమ్స్, వెస్టిండీస్ టీ20 సిరీస్ రెండూ ఒకేసారి జరగనున్నాయి. కాబట్టి మనం రెండు టీ20 జట్లను ఆడించాల్సి ఉంటుంది. ఇప్పటి నుంచే 30–35 మంది ఆటగాళ్లతో కూడిన ఒక పూల్‌ను సిద్ధంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం" అని ఆయన వివరించారు. రాబోయే ఐర్లాండ్ పర్యటనకు కూడా పెద్ద స్క్వాడ్‌ను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ వ్యూహం ఏషియన్ గేమ్స్ వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు. 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్ కూడా భాగం కానుండటంతో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఇది దీర్ఘకాలిక వ్యూహమని స్పష్టమవుతోంది. ఈ ప్రణాళికకు రాబోయే ఐర్లాండ్ పర్యటన ఒక పరీక్షా వేదికగా మారనుంది. అలాగే, సెప్టెంబర్‌లో ఆఫ్ఘనిస్థాన్‌తో జరగనున్న 3 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌తో యువ ఆటగాళ్ల సత్తాను పరీక్షించే అవకాశం ఉంది. బ్యాటింగ్ విభాగంలో యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్య, అంగ్‌క్రిష్ రఘువంశీ వంటి యువ కెరటాలతో పాటు రజత్ పటీదార్, ఆయుష్ బదోని పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఆల్–రౌండర్ల కోటాలో శశాంక్ సింగ్, అనుకుల్ రాయ్ వంటి వారికి అవకాశాలు దక్కవచ్చు. ఇక, బౌలింగ్‌లో రవి బిష్ణోయ్, ఖలీల్ అహ్మద్, ప్రసిద్ధ్ కృష్ణ, అశోక్ శర్మ, కార్తీక్ త్యాగి వంటి పేసర్లు రేసులో ఉన్నారు. వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్ ముందున్నాడు. ఈ జట్టుకు శ్రేయస్ అయ్యర్ నాయకత్వం వహించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మొత్తంమీద కేవలం 15 మంది ఆటగాళ్లపైనే కాకుండా, 35 మందితో ఒక బలమైన సైన్యాన్ని సిద్ధం చేయడం ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు బీసీసీఐ పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతోంది.

## వైభవ్ సూర్యవంశీ ఓ అరుదైన ప్రతిభ.. అతడు భవిష్యత్ స్టార్

ఏప్రిల్ 20, తెలంగాణ పత్రిక




రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ఒక అరుదైన ప్రతిభ అని, భవిష్యత్ తరం ఆటగాడని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ప్రశంసలతో ముంచెత్తాడు. అతడి విధ్వంసకర బ్యాటింగ్ నైపుణ్యాలను వర్ణించడానికి ఏ విశేషణాలు సరిపోవని అన్నాడు. ఈ సీజన్‌లో వైభవ్ కేవలం ఆరు ఇన్నింగ్స్‌లలోనే 41 సగటు, 236.53 స్ట్రైక్ రేట్‌తో 246 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. జియోస్టార్ నిర్వహించిన 'బిలీవ్' కార్యక్రమంలో అయ్యర్ మాట్లాడుతూ... "వైభవ్ ఒక అద్భుతమైన ప్రతిభావంతుడు. అతడిని ఎంత పొగిడినా తక్కువే. అతడి బ్యాట్ ఫ్లో, బంతి పడకముందే అతను సృష్టించుకునే రిథమ్, మొమెంటం అద్భుతం. అతను కచ్చితంగా భవిష్యత్ స్టార్" అని వివరించాడు. ఇదే సమయంలో శ్రేయస్ అయ్యర్ కూడా ఈ సీజన్‌లో అద్భుత ఫామ్‌లో కొనసాగుతున్నాడు. ఆరు ఇన్నింగ్స్‌లలో 52 సగటుతో, 182.45 స్ట్రైక్ రేట్‌తో 208 పరుగులు చేశాడు. ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ రన్నరప్‌గా నిలవగా, క్వాలిఫయర్ 2లో జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో తాను ఆడిన ఇన్‌స్టింక్టివ్ షాట్‌ను కూడా అయ్యర్ గుర్తుచేసుకున్నాడు. "అది పూర్తిగా సహజసిద్ధంగా వచ్చిన షాట్. ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలర్‌ను ఎదుర్కొనేటప్పుడు మీ నైపుణ్యాన్ని నమ్మాలి. ఆ షాట్ తర్వాత నేను సంబరాలు చేసుకోలేదు. ఎందుకంటే భావోద్వేగాలను అదుపులో ఉంచుకుంటేనే, మీ ప్రధాన లక్ష్యంపై స్పష్టతతో నిర్ణయాలు తీసుకోగలరు" అని అయ్యర్ తన మానసిక దృక్పథాన్ని వివరించాడు.

# స్పోర్ట్స్

### ఐపీఎల్‌లో చేతబడి నిజమే.. ఒక ఓనర్ అలా చేసేవారు:

## లలిత్ మోదీ సంచలన వ్యాఖ్యలు



ఏప్రిల్ 20, తెలంగాణ పత్రిక

ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐపీఎల్‌లో చేతబడి వంటివి గతంలో జరిగాయని, ఒక జట్టు యజమాని ఇలాంటి పనులకు పాల్పడ్డారని ఆయన వెల్లడించారు. అయితే, చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే), సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్ హెచ్) మ్యాచ్ సందర్భంగా చేతబడి జరిగిందంటూ వైరల్ అవుతున్న లేఖ మాత్రం నకిలీదని కొట్టిపారేశారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో, సన్‌రైజర్స్ పేసర్ సాకిబ్ హుస్సేన్ బౌలింగ్‌కు సిద్ధమవుతుండగా, సీఎస్కే బ్యాటర్ శివమ్ దూబేను లక్ష్యంగా చేసుకుని ఓ అభిమాని 'నిమ్మకాయ ట్రిక్' చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీని తర్వాత, సీఎస్కే ఫిర్యాదు చేసినట్టుగా ఓ లేఖ కూడా ప్రచారంలోకి వచ్చింది. ఈ వివాదం పై లలిత్ మోదీ సోమవారం తన 'ఎక్స్' ఖాతాలో స్పందించారు. "ఈసారి వైరల్ అవుతున్న లేఖ నకిలీలాగే ఉంది. కానీ ఒక జట్టు యజమాని నిజంగానే ఇలాంటి పనులకు పాల్పడ్డారు. 2011 సీజన్‌లో ప్రత్యర్థి జట్టు డ్రెస్సింగ్ రూమ్‌లో ఓ ఓనర్ ఇలాగే చేయడం నా దృష్టికి వచ్చింది. దీనిపై నా దగ్గర పక్కా ఆధారాలు ఉన్నాయి. ఆ జట్టు యజమానులను అప్రమత్తం కూడా చేశాను. నా బృందం నిర్ణయం మేరకు రాబోయే సినిమా లేదా టీవీ సిరీస్‌లో ఈ వివరాలన్నీ బయటపెడతాను" అని ఆయన పేర్కొన్నారు.

# పవన్ 'తొలిప్రేమ' దర్శకుడి రీఎంట్రీ...
## బెల్లంకొండ గణేష్‌తో రొమాంటిక్ కామెడీ

ఏప్రిల్ 20, తెలంగాణ పత్రిక




యువ నటుడు బెల్లంకొండ గణేష్ హీరోగా ఒక కొత్త రొమాంటిక్ కామెడీ చిత్రం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. నాడు పవన్ కల్యాణ్ తో 'తొలిప్రేమ' వంటి బ్లాక్ బస్టర్ సహా 'డార్లింగ్' వంటి ఎన్నో విజయవంతమైన ప్రేమకథా చిత్రాలను అందించిన ఎ. కరుణాకరన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. గోల్డెన్ టర్టిల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మౌనిక రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు ముగ్గురు ప్రముఖ టెక్నీషియన్లు కలిసి పనిచేస్తుండటం ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. కరుణాకరన్ తన మార్క్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను సిద్ధం చేస్తుండగా, 'జాతిరత్నాలు' చిత్రంతో సంచలనం సృష్టించిన దర్శకుడు అనుదీప్ కేవీ ఈ సినిమాకు సంభాషణలు అందిస్తున్నారు. ఆయన రాసే వినూత్నమైన హాస్యం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని భావిస్తున్నారు. వీరికి తోడుగా, చార్ట్‌బస్టర్ పాటలతో సంగీత ప్రియులను ఉర్రూతలూగించే భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఈ ముగ్గురి కలయిక సినిమాపై అంచనాలను పెంచుతోంది. హైదరాబాద్‌లో జరిగిన పూజా కార్యక్రమంతో ఈ సినిమా లాంఛనంగా మొదలైంది. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు వీవీ వినాయక్ ముఖ్య అతిథిగా హాజరై మొదటి క్లాప్ కొట్టారు. అనుదీప్ కేవీ కెమెరా స్విచాన్ చేయగా, చిత్రబృందానికి స్క్రిప్ట్‌ను అందజేశారు. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడిస్తామని చిత్ర యూనిట్ తెలిపింది.

# వాట్ ఏ జర్నీ.. పూరీ జగన్నాథ్ కెరీర్ పై విజయ్ సేతుపతి ట్వీట్

ఏప్రిల్ 20, తెలంగాణ పత్రిక



టాలీవుడ్ డైనమిక్, డ్యాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ భారత చలనచిత్ర పరిశ్రమలో 26 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన దర్శకత్వంలో 'స్లమ్‌డాగ్ – 33 టెంపుల్ రోడ్' చిత్రంలో నటిస్తున్న ప్రముఖ నటుడు విజయ్ సేతుపతి సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పూరీ జగన్నాథ్ పై ప్రశంసలు కురిపిస్తూ విజయ్ సేతుపతి ఒక ప్రత్యేక పోస్ట్ పెట్టారు. "ఈ 26 ఏళ్ల ప్రయాణం ఒక మైలురాయి మాత్రమే కాదు.. ధైర్యం, నమ్మకం, నిర్భయ స్వరంతో నిర్మించిన ఒక గొప్ప లెగసీ. ఆయన స్ఫూర్తినిస్తూ, ఉత్తేజపరుస్తూ ఇండస్ట్రీని శాసిస్తున్నారు. పూరీ గారూ, మీతో కలిసి 'స్లమ్‌డాగ్' చిత్రానికి పనిచేయడం గొప్ప అనుభవం. నటులుగా మమ్మల్ని నమ్మి, మా కంఫర్ట్ జోన్‌ల నుంచి బయటకు నెట్టే దర్శకులు కావాలి. మీరు ఆ పనిని చాలా సులువుగా చేస్తారు. ఈ సినిమా మనందరికీ ప్రత్యేకంగా నిలిచిపోతుందని నమ్ముతున్నాను," అని పేర్కొన్నారు. పూరీ మరిన్ని విజయాలు సాధించి, ప్రభావవంతమైన కథలతో ప్రేక్షకులను అలరించాలని విజయ్ సేతుపతి ఆకాంక్షించారు. పూరీ కనెక్ట్స్ పతాకంపై ఛార్మి కౌర్‌తో కలిసి పూరీ జగన్నాథ్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో విజయ్ సేతుపతి, టబు, సంయుక్త, బ్రహ్మాజీ వంటి ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. 'స్లమ్‌డాగ్' చిత్ర బృందం కూడా పూరీకి శుభాకాంక్షలు తెలియజేసింది.

# అనసూయ పై అసభ్యకర పోస్టులు.. నల్గొండకు చెందిన నిందితుడి అరెస్ట్!



ఏప్రిల్ 20, తెలంగాణ పత్రిక

ప్రముఖ నటి, యాంకర్ అనసూయ భరద్వాజ్ ఇచ్చిన ఫిర్యాదుతో సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు వేగంగా స్పందించి ఒక నిందితుడిని కటకటాల వెనక్కి నెట్టారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా తనపై అత్యంత అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తూ, తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా పోస్టులు పెడుతున్నారంటూ అనసూయ పోలీసులను ఆశ్రయించారు. సాంకేతిక ఆధారాల సాయంతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుడు నల్గొండ జిల్లాకు చెందిన చంటి అని గుర్తించి అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు నేపథ్యంలో సైబర్ క్రైమ్ పోలీసులు నెటిజన్లకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. సోషల్ మీడియాను ఇతరులను దూషించడానికి లేదా వేధించడానికి వాడితే ఐటీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# విజయ్ దేవరకొండ-శౌర్యువ్ చిత్రం ప్రారంభం..
## ముహూర్తం షాట్ కు నాని క్లాప్

ఏప్రిల్ 20, తెలంగాణ పత్రిక



టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ తన కొత్త సినిమాను అధికారికంగా ప్రారంభించారు. 'హాయ్ నాన్న' చిత్రంతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న శౌర్యువ్‌తో ఆయన ఈ చిత్రాన్ని చేస్తున్నారు. హైదరాబాద్‌లో సోమవారం ఈ సినిమా పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి న్యాచురల్ స్టార్ నాని ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. ముహూర్తపు సన్నివేశానికి నాని క్లాప్ కొట్టి, చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్, నాని కలిసి ఉన్న ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇద్దరు ప్రముఖ హీరోలు ఒకే ఫ్రేమ్‌లో కనిపించడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'హాయ్ నాన్న'కు అద్భుతమైన సంగీతం అందించిన హేషమ్ అబ్దుల్ వహాబ్, ఈ చిత్రానికి కూడా స్వరాలు సమకూర్చనున్నారు. ప్రస్తుతం సినిమా ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. విజయ్ దేవరకొండ తన ప్రస్తుత కమిట్‌మెంట్లు పూర్తి చేసిన వెంటనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్‌లో పాల్గొంటారని తెలుస్తోంది. నటీనటులు, ఇతర సాంకేతిక సిబ్బంది వివరాలను త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు. ఇంతకుముందే, దీనిపై విజయ్ దేవరకొండ తన సోషల్ మీడియాలో ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. "ఈ భయపెట్టే సినిమాను రూపొందించేందుకు ఒక అద్భుతమైన గ్లోబల్ టీమ్‌ను పరిచయం చేస్తున్నా. శౌర్యువ్ అద్భుతమైన ఆలోచనలకు, ఆయనలోని తీవ్రతకు వీరు తోడవుతున్నారు. ఈ సినిమా కోసం నా సర్వస్వం ఇస్తాను" అని పేర్కొన్నారు.

# నటుడు విజయ్ విడాకుల కేసులో
## కీలక పరిణామం

ఏప్రిల్ 20, తెలంగాణ పత్రిక



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగుతున్న తరుణంలో నటుడు, రాజకీయ నాయకుడు విజయ్‌కు సంబంధించిన విడాకుల కేసు మరోసారి వార్తల్లోకి వచ్చింది. తన భార్య సంగీత నుంచి విడాకులు కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టు సోమవారం విచారణ చేపట్టింది. అయితే, ఇరుపక్షాల అభ్యర్థన మేరకు కేసు విచారణను జూన్ 15వ తేదీకి వాయిదా వేసింది. తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీని స్థాపించి రాజకీయాల్లోకి ప్రవేశించిన విజయ్, ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన విడాకుల కేసు విచారణకు వచ్చింది. గతంలో ఈ కేసులో వ్యక్తిగతంగా హాజరు కావాలని కోర్టు విజయ్‌కు సమన్లు జారీ చేసింది. అయితే, సోమవారం ఇరుపక్షాల న్యాయవాదులు కోర్టులో ఒక తాజా పిటిషన్ దాఖలు చేసి, విచారణను వాయిదా వేయాలని కోరారు. విజయ్, సంగీత ఇద్దరూ పరస్పర అంగీకారంతో స్నేహపూర్వకంగా విడిపోవాలని నిర్ణయించుకున్నారని వారి న్యాయవాదులు కోర్టుకు తెలియజేశారు. విడాకులకు సంబంధించిన కీలక అంశాలైన భరణం, ఆస్తుల పంపకం వంటి వాటిపై ఇప్పటికే ఇరువర్గాల మధ్య అవగాహన కుదిరినట్లు సమాచారం. ముఖ్యంగా వారి పిల్లల భవిష్యత్తు భద్రతకు సంబంధించిన విషయాలపై స్పష్టమైన ఒప్పందానికి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే, ఈ ఆర్థికపరమైన వివరాలను కోర్టుకు సమర్పించిన పిటిషన్‌లో వెల్లడించలేదు. ప్రస్తుతం ఈ నెల 23న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో విజయ్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నారని, భద్రతా కారణాలు, ఇతర కార్యక్రమాల వల్ల ఆయన కోర్టుకు హాజరుకాలేకపోతున్నారని న్యాయవాదులు వివరించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి, కేసు విచారణను వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాజకీయంగా ఎంతో కీలకమైన ఈ సమయంలో విజయ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఈ పరిణామం మీడియాలో చర్చకు దారితీసింది. ఇరుపక్షాల మధ్య ఒప్పందం కుదరడంతో ఈ విడాకుల ప్రక్రియ త్వరగా పూర్తయ్యే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జూన్‌లో జరగబోయే తదుపరి విచారణలో ఈ కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.

# ఆపద్బాంధవుడు చిరంజీవి.. రెండు కుటుంబాలకు
## రూ. 20 లక్షల ఆర్థిక సాయం

ధర్మఘంట ఏప్రిల్ 20



మెగాస్టార్ చిరంజీవి మరోసారి తన పెద్ద మనసు చాటుకున్నారు. వెండితెరపైనే కాదు, నిజ జీవితంలోనూ తను హీరోనే అని నిరూపించుకున్నారు. ఆపదలో ఉన్న ఇద్దరు సినీ కార్మికుల కుటుంబాలకు వారం వ్యవధిలోనే అండగా నిలిచారు. వారి వైద్య అవసరాల కోసం సుమారు రూ. 20 లక్షల భారీ ఆర్థిక సాయం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలబడటంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని ఈ ఘటనలు మరోసారి స్పష్టం చేశాయి. వివరాల్లోకి వెళితే... సినీ పరిశ్రమలో మేకప్ ఆర్టిస్ట్‌గా పనిచేస్తున్న శివనాథ్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్సకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఆయన పరిస్థితి తెలిసి చిరంజీవి వెంటనే స్పందించారు. ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10.5 లక్షల మొత్తాన్ని అందజేసి ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. శివనాథ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే, తన వద్ద గతంలో మేనేజర్‌గా పనిచేసిన నరసయ్య భార్యకు అత్యవసరంగా బైపాస్ సర్జరీ చేయాల్సి వచ్చింది. ఈ విషయం తెలియగానే చిరంజీవి తక్షణమే స్పందించి రూ. 9.5 లక్షల ఆర్థిక సహాయం అందించారు. కేవలం డబ్బు ఇవ్వడమే కాకుండా, సర్జరీకి సంబంధించిన ఏర్పాట్లను కూడా స్వయంగా పర్యవేక్షించి ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలిచారు. చిరంజీవి ఇలాంటి సేవలు చేయడం కొత్తేమీ కాదు. దశాబ్దాలుగా చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రక్తదానం, నేత్రదానం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ లక్షలాది మందికి సాయపడ్డారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో ఆక్సిజన్ బ్యాంకులు ఏర్పాటు చేసి వేలాది ప్రాణాలను కాపాడిన సంగతి తెలిసిందే. తన తోటి కళాకారులు, కార్మికులు కష్టాల్లో ఉంటే ఆయన చూపిస్తున్న చొరవ ఎందరికో ఆదర్శంగా నిలుస్తోంది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ విభూషణ్ పురస్కారానికి తన సేవా కార్యక్రమాలతో చిరంజీవి మరింత వన్నె తెస్తున్నారని అభిమానులు, సినీ ప్రముఖులు ప్రశంసిస్తున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే, ప్రస్తుతం ఆయన వశిష్ఠ దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న 'విశ్వంభర' చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాతో పాటు దర్శకుడు బాబీతో మరో ప్రాజెక్ట్‌లో కూడా పనిచేయనున్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143